304256

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

త్వరలో...విడుదల!
సురేఖ మూవీస్
జీవనతరంగాలు
దర్శకత్వం: తాతినేని రామారావు
సంగీతం: ఓ.రామానాయుడు

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సాధన భాస్కర్ లవణ్
అన్నివిధములైన ఉదరవ్యాధులకు
సాధన ఔషధాలయ - ఢాకా

ఉదయం *** విజయవాడ సోమవారం 19-3-1973 Regd.H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 337, 6 పుటలు వెల 16 పైసలు ఎక్సైజుడ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు



ఏప్రిల్ 4లోగా ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతే విడిగా రాజకీయ పక్షం ఏర్పాటు

చిత్తూరులో ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి కార్యవర్గ సమావేశంలో సభ్యుల ఏకీభావం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి) చిత్తూరు, మార్చి 18:

ఏప్రిల్ 4 లోగా ప్రత్యేక రాష్ట్ర ప్రకటన రాకపోతే ఆంధ్ర కాంగ్రెసువారు ప్రత్యేకంగా ఒక పార్టీ నెలకొల్పవలసే ఏకాభిప్రాయం నేటి సమావేశంలో ఆంధ్ర కాంగ్రెస్ కేంద్ర కార్యవర్గ సమితి సభ్యులు వెల్లడించారు.

ఆటువంటి కొత్త పార్టీలో ఒకేరకం భావాలు గల వారందర్నీ చేర్చుకోవటానికి అవకాశం వుంటుందని అంతేకాక, తెలంగాణ ప్రాంతం నుంచి చేరదలచిన వారికి కూడా ప్రవేశం యివ్వటానికి సిద్ధపడుతుందని కూడా చాలమంది సభ్యులు సూచించారు. అయితే లేబర్ స్టేట్ల రాజీనామావలన ప్రయోజనం వుండదనే అభిప్రాయంకూడా సభ్యులు వ్యక్తం చేశారు.

ప్రతిబిక్కరూ అరెస్టు కావటానికి ముందుకు వెళ్ళాలనీ, అరెస్టు అయినతర్వాత జైలులో జామీను కోసం మాత్రం ప్రయత్నం చేయకూడదనీ సాధారణంగా అభిప్రాయం వ్యక్తపరచబడింది. 30 మంది సభ్యులలోను సమావేశానికి 26 మంది హాజరైనారు.

నేటి సమావేశం సమావేశం అవుతున్న సర్వసభ్య సమావేశం ముందు యీ ఏకాభిప్రాయం తెలియపరుస్తారు. కార్యవర్గ సమావేశానికి శ్రీ జి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ఆదర్శన సాధించటకు వెనుకబడ్డ వైఖరిని విడనాడి అనుసరించవలసిన్నదని సభ్యులలో మిశ్రమాభిప్రాయం వారు సూచించారు. అయితే అధిక సంఖ్యకుల అభిప్రాయం జరిగింది అయింది.

పి. టి. ఐ. ఇలా తెలుపుతోంది.

తెలుగు సంవత్సరాది—ఏప్రిల్ 4—నాటికి ప్రత్యేకఆంధ్రరాష్ట్ర కోరికకు సమ్మతించని సందర్భంలో కొత్త శాసన సభా పక్షాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన నేడు ఇచ్చట ఆంధ్రకాంగ్రెసు కార్యాచరణ సమితి కార్యవర్గ సమావేశంలో చర్చకు వచ్చింది.

నేటి ఉదయం సమావేశమైన సమితి కార్యవర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనపై పరిశీలనలు జరిగాయే గాని ఎలాంటి తుది నిర్ణయం జరుగలేదని కార్యవర్గం ప్రతినిధి ఒకరు చెప్పారు.

సాయంకాలం జరిగే సమితి సర్వసభ్య సమావేశంలో ఈ ప్రతిపాదన ప్రవేశపెట్టబడుతుందని కూడా ఆయన సూచించారు.

ఈ కొత్త పార్టీ పేరును గురించి, పూర్తిగా కాంగ్రెస్‌తో తెగతెంపులు చేసుకొని, ఇది కొత్త రాజకీయ పక్షంగా పనిచేయాలా? లేక రాజ్యాంగసద్ధతుల ద్వారా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధన లక్ష్యం వరకే దానిని పరిమితం చేయాలా? అన్న విషయాలపై సభ్యులు పెక్కు సూచనలు చేసినట్టు ఆ ప్రతినిధి చెప్పారు.

కార్యవర్గ సమావేశానికి మాజీ ఆంధ్ర మంత్రులు శ్రీ బసిరెడ్డి, శ్రీ చర్ల సుబ్బారాయుడు, ప్రత్యేకాహ్వానితుడు శ్రీ ఎస్. జి. రంగా సహా 30 మందిసభ్యులు హాజరయ్యారు.

మొదట తిరుపతిలో ఈ కార్యవర్గ సమావేశం, సర్వసభ్యసమావేశం జరపాలని నిర్ణయించారు కాని, నేడు తిరుపతిలో తమసమావేశాలు జరవ తాము పెట్టిన విద్యార్థులు, తదితర ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమసంఘాల నుంచి తమపై ఒత్తిడి రావచ్చుననే భావంతో నిర్వాహకులు ఈ సమావేశాన్ని చిత్తూరుకు మార్చారు.

పి. టి. ఐ.

రాజమల్లు ప్రకటనపై మండలి ప్రభృతుల హర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18: ముల్కీ నిబంధనలవల్ల తెలంగాణకు ఇతమిత్థంగా జరిగే ప్రయోజనం ఏమీ లేదని ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజమల్లు నిన్న నూర్యాపేటలో చేసిన ప్రసంగం ఆయన రాజకీయ దక్షతకు నిదర్శనమని మాజీమంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావుతోసహా పలువురు ప్రముఖులు ఈవేళ ఇక్కడ హర్షం వ్యక్తం చేశారు.

ముల్కీ నిబంధనల వల్ల తెలంగాణా అభివృద్ధికి స్థూలంగా ఎట్టి దోహదం జరుగలేదని, కాగా తమ ప్రతిపత్తి తగ్గిపోయిందని ఆంధ్రులలో మనస్తాపం కలగడానికి కారణభూతమయ్యామని శ్రీ రాజమల్లు సృష్టీకరించడం ముదావహమని శ్రీ కృష్ణారావు మరో ఆరుగురు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రజల భయాందోళనలను రూపుమాపి పరస్పర ఆంధ్రప్రదేశ్ మనుగడకు చర్యలు జరగడానికి తెలంగాణా నాయకులు చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ సంయుక్త ప్రకటనపై సర్వశ్రీ మండలి వెంకటకృష్ణారావు, కాజ రామవాధం (ఎం. ఎల్. ఏ.) అసిన్ పాషా (ఎం. ఎల్. ఏ.), డి. రామారావు (ఎం. ఎల్. ఏ.), శ్రీమతి టి. ఇ. ఎస్. ఆనందబాయ్ (ఎం. ఎల్. ఏ.) విజయవాడనగర కాంగ్రెసు సంఘం కార్యదర్శులు శ్రీ చదలవాడ వెంకటరావు, శ్రీ వై. వి. రాఘవరావునాయుడు సంతకాలు చేశారు.

"కాఫీ కావాలని ఎన్నిసార్లు కాగోల పెట్టినా అలా తాయిలా ఉంటావేం! ఎక్కడ్నించి నేర్చుకున్నావ్ ఈ బుద్ధులన్నీ?"

బస్సు ప్రమాదంలో 7 గురి మృతి: 37 మందికి గాయాలు

ఖాసీకొండల ప్రాంతంలో రంగపానీ వద్ద దుర్ఘటన

షిల్లాంగ్, మార్చి 18: ఖాసీ కొండల జిల్లాలోని ద్వాకీ సమీపంలోని బంగ్లాదేశ్ సరిహద్దున గల రంగపానీ వద్ద, నిన్న ఒక బస్సు రోడ్డుపై నుండి, లోతయిన సన్నని కందకంలో పడ్డ ప్రమాదంలో డ్రయివరుతో సహా 7 గురు మృతి చెందారు. 37 మంది ఇతరులు గాయపడినారు.

ప్రమాదంలో మరణించినవారిలో, సరిహద్దు భద్రతా దళాలకు చెందిన ఒక జె. సి. ఒ. కూడా ఉన్నట్లు పోలీసులు నేడు ఇక్కడ తెలియజేశారు. ఒక పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్‌తో సహా 9 మంది వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.

గాయపడిన వారినందరినీ గత రాత్రి బాగా పొద్దుపోయిన మీదట షిల్లాంగ్ సివిల్ ఆసుపత్రిలో చేర్చారు.

రాష్ట్ర సమైక్యత రక్షణకు హయగ్రీవాచారి పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 18: ఆంధ్రప్రదేశ్ మాజీ పంచాయితీరాజ్య శాఖా మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి మొన్న మాజీ ముఖ్యమంత్రి, ఆరవ ఆర్థిక విచారణ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని కలిసికొన్నారు. దేశీయాంగ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షితుతోను శ్రీ హయగ్రీవాచారి నేడు కలిసికొంటున్నారు.

మిగిలిన తెలంగాణా జిల్లాలలో హెచ్చుగా పరిశ్రమలను నెలకొల్పడానికి హెచ్చు విధులు యిచ్చి, హైదరాబాదును స్వేచ్ఛామండలంగా చేయడం ద్వారా ఆంధ్ర సమస్యను పరిష్కరించవచ్చునని శ్రీ హయగ్రీవాచారి సన్నిహిత వర్గాలవారు భావిస్తున్నారు. ఇందువల్ల ఉద్యోగాల కోసం హైదరాబాద్‌పై తెలంగాణా ప్రజల ఒత్తిడి తగ్గగలదనీ, అందువల్ల హైదరాబాదులో ఉండే ఉద్యోగాలకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని వర్గాల నుంచి యోగ్యతలను బట్టి అభ్యర్థులను ఎంచుకోవచ్చునని వీరు అంటున్నారు. తెలంగాణా నాయకులలోని సమైక్యవాదులలో హెచ్చుమంది ఇలాంటి పథకానికి ఇదివరకే అంగీకారాన్ని తెలియజేసినట్లు తెలుస్తున్నది.

—:o:—

బస్ డిపోవద్ద దొంగతనాలు చేసే ముఠా పట్టివేత

హైదరాబాదులో

"ప్రత్యేక విలేఖరి"

హైదరాబాద్, మార్చి 18: నగరంలో బస్సుడిపో సమీపాన తెల్లవారు రూము సమీపంలోనే కత్తులుచూపి దడిపించి ప్రయాణికుల నుంచి వస్తువులు తస్కరిస్తున్న దొంగలముఠాను నగర క్రైంబ్రాంచి అధికారులు పట్టుకున్నారు.

బూట్లు వెంకటస్వామి, సయ్యద్‌ముర్తుజా అనే యిద్దరు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందని, వారికి మూడు నెలల జైలు శిక్ష విధించబడిందని పోలీసు అధికారులు చెప్పారు. ఈ ముఠాలో మూడవ సభ్యుడయిన సంజయ్ యింకా దొరకలేదు.

ఈ వ్యక్తులు బస్‌డిపో సమీపాన వేచి వుండి, జిల్లాలనుంచి తిరిగి వస్తున్న ప్రయాణికులను కత్తిచూపి దడిపించి వారి దగ్గర వున్న వస్తువులను దోచుకునే వారని చెప్పబడు తున్నది.

—:o:—

షిల్లాంగ్, మార్చి 18: బరవుని నూనె తుద్దికర్మాగారంలో కార్మికులందరూ సమ్మెలో పాల్గొన్నందున కర్మాగారంలో ఎక్కడ పని అక్కడ స్తంభించిపోయింది.

లారీ-రైలు ఢీకొని ఒక వ్యక్తి దుర్మరణం

నర్సారావుపేట, మార్చి 18: నర్సారావుపేటకు 5 మైళ్ళ దూరంలోగల సాతులూరు రైల్వేస్టేషన్ సమీపంలోగల కాపలాలేని రైల్వేగేటువద్ద నిన్నరాత్రి సుమారు 8.40 గంటలకు ఒక లారీ వరిగడ్డితో వస్తున్న సమయంలో గుంటూరు వెళ్లే పాసింజరు రైలు లారీవెనుకభాగాన తగిలి లారీ పల్టీలు కొట్టింది. ఆ లారీపైన గల గడ్డిఅసామి వెంటనే మరణించారు. డ్రైవరుకు, క్లీనరుకు బలమైన గాయాలు తగిలాయి. వారిని అదే రైలులో పోలీసులు గుంటూరు ఆసుపత్రిలో చేర్చారు.

పన్నపాటి పేరిరెడ్డి అరెస్టు

ప్రముఖ కంట్రాక్టరు శ్రీ పన్నపాటి పేరిరెడ్డిని (లింగం గుట్లవాస్తవ్యులు) పోలీసు వారు నిన్నరాత్రి అంతరంగిక భద్రతాచట్టం క్రింద అరెస్టు చేశారు. (స్వ.వి.)

కరన్ సింగ్ రాజీనామాపై కొండా లక్ష్మన్ వ్యాఖ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18: అశ్రోనిమానాల వివాదం సందర్భంలో తన నైతిక బాధ్యతను గుర్తించి డాక్టర్ కరన్‌సింగ్ కేంద్రంలో మంత్రిపదవికి రాజీనామా చేయడం ప్రశంసనీయమనీ, ఈ చర్య రాజకీయ రంగంలో యితరులకు ఆదర్శం కాగలదని ఆశిస్తున్నామనీ మాజీమంత్రి కొండాలక్ష్మన్‌బాపూజీ నేడు అన్నారు.

డాక్టర్ కరన్‌సింగ్‌కు (శ్రీలక్ష్మన్ ఒక లేఖ వ్రాస్తూ, ఈ రాజీనామా నిర్ణయం రాజకీయ రంగంలో ముందు ముందు నైతిక విలువలను పెంచగలదని ఆశిస్తున్నానన్నారు.

ఫిలిప్పీన్స్‌లో పెద్ద భూకంపం

మనిలా, మార్చి 18: ఫిలిప్పీన్స్‌లోని ప్రధానద్వీపమైన లుజోన్‌లో నిన్న పెద్ద భూకంపం సంభవించి ఎత్తయిన భవనాలు పెక్కుధ్వంసమైనాయి. గడచిన మూడు సంవత్సరాలలో సంభవించిన అత్యంత శక్తిమంతమైన భూకంపాలలో యిదొకటి. దీనివల్ల ప్రాణనష్టం జరిగినట్లేమో తెలియరాలేదు.

ప్రాంతీయ సంఘం రద్దు: మాజీమంత్రి అక్కిరాజు వాసుదేవరావు సూచన

పార్టీ నాయకత్వానికి పి. వి. రాజీనామా చేయాలని సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18: ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం, తెలంగాణా అభివృద్ధికి ఏవిధంగాను తోడ్పడక పోగా, ప్రత్యేక భావాలను పెంపొందించే సంస్థగా తయారై భావనమైక్యతకు ప్రతిబంధకంగా పరిణమించి వంటువల్లదానిని రద్దుచేసి ప్రత్యామ్నాయంగా రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలన్నింటినీ భాగు చేయడానికి రాష్ట్రస్థాయిలో ఒక అభివృద్ధి మండలిని ఏర్పాటు చెయ్యాలని మాజీ మంత్రి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు ఈ వేళ బాపట్లలో జరిగిన తన ప్రతిభల సమావేశంలో తెలియ జేశారు.

వెనుకబడిన తనమనేది ఎక్కడున్నా వెంటనే తొలగించడానికి కంకణం కట్టుకోవాలని ఆయన చెప్పారు. ముల్కీ నిబంధనలు అజాగళస్తనం వలె పరిణమించినవని పదహారేండ్లు వాటిని అమలుచేయడానికి ఉదారంగా అంగీకరించిన ఆంధ్రప్రాంత ప్రజ 1974 వరకు అవికోససాగడానికి అభ్యంతరం చెప్పకపోవచ్చునని శ్రీ వాసుదేవరావు అన్నారు. అయితే దానికి ప్రతిపదికగా రాజధాని నగరాన్ని స్వేచ్ఛా మండలం చేయాలనీ, వచ్చే ఐదుపదేళ్లలో ప్రభుత్వ కార్యాలయాలలో కొత్తగా ఉద్యోగాలు లేవు గనుక తెలంగాణా వారికి అన్యాయాలు జరుగవని ఆయన అన్నారు. రాజధానినగరంలో రెండవ తరగతి ప్రజలుగా ఉంటున్నామనే భావం పోగొట్టవలసినకర్తవ్యం తెలంగాణా వారిపై ఉన్నదని శ్రీ వాసుదేవరావు చెప్పారు.

పి. వి. రాజకీయాలు

సమైక్య ఆంధ్రప్రదేశ్‌కు రాష్ట్రంలో ప్రజలుఎవరూ వ్యతిరేకంగా లేరనీ, కలసి సుఖంగా ఉండాలని కోరుకున్నారనీ, అయితే యిప్పుడు కావలసింది ఉభయ ప్రాంతాల ప్రజల మనోభావాలు గ్రహించి ఎవరినీ నొప్పించకుండా ఒక త్రాటిపై నడిపించగల గట్టి నాయకుని వెంటనే అన్వేషించవలసిందని శ్రీ వాసుదేవరావు తెల్పారు.

తన నాయకత్వంలో కాంగ్రెసు పక్షం చిన్నాభిన్నమై ఉన్నందువల్ల శ్రీ పి. వి. నరసింహారావు వెంటనే ఆ పదవికి రాజీనామా ఇచ్చి, మరొక నాయకుని ఎన్నుకునేందుకు అవకాశం యివ్వాలని శ్రీ వాసుదేవరావు కోరారు. సమర్థవంతమైన నాయకత్వం లభిస్తే ఇప్పటి సమస్యలన్నీ సులభంగా పరిష్కారం కాగలవనీ, సమస్యల పేరిట రాష్ట్ర సమైక్యతను బలిపెట్టటం క్షేమంకాదని ఆయన హితవు ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు, నాయకులు ముఖ్యంగా కాంగ్రెసు వారు రెండు మూడు రాష్ట్రాలలో ప్రజలు ఉండటంకన్నా, సమైక్యరాష్ట్రంలో ప్రజలు ఉండటంమేలని గమనించి పటిష్టమైన ఆంధ్రప్రదేశ్‌లో పనిచేయాలని ఆయన విన్నవించారు.

శ్రీ వాసుదేవరావు ఇలా చెప్పారు: 1969లో తెలంగాణా ప్రాంతంలోనూ ఇప్పుడు ఆంధ్రప్రాంతంలోనూ వచ్చిన ఆందోళనవల్ల పరిపాలన అభివృద్ధి, ఆర్థికస్థితి, రాష్ట్రంలో స్తంభించిపోయింది. అందువల్ల ప్రజలు నర్కింపరాని అవస్థలకు గురిలవుతున్నారు. రాష్ట్ర సమైక్యతను రక్షించడానికి ముఖ్యమంత్రి పదవికిరాజీనామాచేసిన శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి స్థానే శ్రీ నరసింహారావు ఎంతో అనువైన ప్రశాంతమైన పరిస్థితులలో ముఖ్యమంత్రి అయ్యారు. ఆ వాతావరణాన్ని ఇంకా బాగుచేసి, సమైక్యరాష్ట్రాన్ని పరిరక్షణకు బదులు రాష్ట్ర కాంగ్రెసు సంస్థ ఇట్టి దుస్థితిలోకిరావడానికి ఆయన అనుసరించిన పద్ధతులే కారణం. అధికారంలోకి వచ్చిన మరుక్షణంనుండీ ఆయనఅందరికీదుర్గుణుడనీ ప్రతిష్ఠరావడం దురదృష్టం. ఈ మాట పెద్దలైన ఆయన మంత్రివర్గ సహచరులే కాక, పార్టీలో నివారు, ప్రభుత్వ కార్యదర్శులు, ఇతర అధికారులు, ఇక మామూలు జనం సరే సరి—అదే అభిప్రాయం వెల్లడిస్తూ వచ్చారు.

ఒక్కొక్కరినే ఆయన దూరం చేసికొనటమే గాక, అవమానంకూడా చేస్తూరావడం, శ్రేయోభిలాషుల హితవచనాలు వినకపోవడం కూడా జరిగింది. రాష్ట్ర నాయకులతో కన్నా ఆయనకున్న విచిత్ర భావాలవల్ల హెచ్చు సమయాన్ని సన్నాసులతోను, స్వాములవారితోను, వందిమాగధుల స్తోత్రములతోను గడపడం వల్ల పరిపాలన స్తంభించిపోయింది. వేరాడి ప్రభుత్వ దస్తూరాలు ఉత్త్రర్వులు పడకుండా గుట్టలుగా నిలిచిపోయాయి. ఈ స్థితిలో ముల్కీగేల వచ్చింది.

"ముల్కీ వ్యవహారంలో పెట్టుకొన్న షరతులు 1956 లో కర్నూలులో అంతా ఒప్పుకున్నవే. 69 లో కూడా అవి కొనసాగించటానికి అంతా సరే అన్నారు. వాటిని చట్టరూపంలో పెట్టడమే శ్రీ నరసింహారావుకు మిగిలిన పని. అదేదో తరించలేని పెద్ద సమస్య అని, తాత్కాలికుడు దానిని పరిష్కరించగలనని కనిపించేటట్లు చేశారు. ఈ వ్యవహారంలో ఆయన మంత్రివర్గ సభ్యులనుకాని, కాంగ్రెస్‌వంతరు గాని, అంతర్యంలోకి తీసుకోలేదు. ఇది రాష్ట్ర, ఆంధ్రాలలో ఆయనపట్ల ఆగ్రహం రగిలించింది. ఆ సమయంలో ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రియా, లేక ఆయనకు ఆయనేనా అనే భావం బయలుదేరింది. ఇలాంటి గందరగోళాన్ని సృష్టించి ప్రజలకుఉన్నపరిస్థితినివిరుకపరచడానికిబదులు అందరినీ నిరాదరించి, తాను మూర్ఖత్వం వహించి స్వార్థదృష్టితో ఈ తొట్టను ఢీకొని నెత్తిని నెట్టారు. దానితో ముఖ్యమంత్రిపై ప్రజలకు ఉన్నటువంటి ఆ గౌరవాలు జాతీయ నాయకత్వంపై పుంజుల్లాయి. ఏతావాతా చెప్పవచ్చింది ఏమిటంటే, ఇన్నేండ్లుగా దేశంలోని ప్రతిపక్షాలు సాధించలేనటువంటి పని శ్రీ నరసింహారావుగారి ఒక్కరివల్ల జాతీయ నాయకత్వంపై ధ్వజం ఎత్తేవారు బలపడడం జరిగింది.

ప్రత్యేక రాష్ట్రం కోరే కాంగ్రెస్‌వారు విడిగా పార్టీ ఏర్పాటు చేయాలి

విద్యార్థి నాయకుడు అగస్టీన్ ప్రకటన: శ్రీవారిఖాలతో తాము విసిగిపోయినట్లు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

చిత్తూరు, మార్చి18: ప్రత్యేకరాష్ట్రం కోసం కాంగ్రెసు పార్టీ పోరాటాన్ని విద్యార్థులు అనుమతించబోరని విద్యార్థి నాయకుడు శ్రీ అగస్టీన్ నేడిక్కడ అన్నారు. ప్రత్యేకరాష్ట్రం కోరే కాంగ్రెస్ వారంతా విడిగా పార్టీ ఏర్పాటుచేసుకోవాలని, కాంగ్రెస్‌తో ఎలాంటి సంబంధం వారికి వుండరాదని ఆయన అన్నారు. తాము శ్రీఖాలతో విసిగిపోయామని, నేడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిని తాముకలుసుకుని ఈ విషయమై ఆయనకు చెప్పామని ఆయన అన్నారు.

—:o:—

శ్రీవద్దూరి సుబ్బారెడ్డి ప్రకటనపై బి. వి. ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

చిత్తూరు, మార్చి 18: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడితే విజయవాడ రాజధాని కావడానికి తాను అంగీకరించినట్లు, కొన్ని పత్రికలలో వచ్చిన వార్త పూర్తిగా అబద్ధమని, దురుద్దేశపూరితమైనదని శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఖండించారు. శ్రీ వద్దూరు సుబ్బారెడ్డి ఈ విషయం ప్రకటించినట్లు కొన్ని పత్రికలలో వచ్చింది (ఆంధ్రపత్రిక కాదు).

ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సంఘం కార్యవర్గ సమావేశానంతరము శ్రీ సుబ్బారెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ, పై విధంగా అన్నారు. సమావేశ స్థలం ఆకస్మికంగా మార్పు చేయటం పట్ల శ్రీ సుబ్బారెడ్డి అంత సంతోషంగా ఉన్నట్లు కనిపించలేదు.

28 న గుంటూరులో ఆంధ్ర ప్రాంత న్యాయవాద సంఘాల ప్రతినిధుల సమావేశం

గుంటూరు, మార్చి 18: ఆంధ్ర న్యాయవాది కార్యాచరణ సంఘాధ్యక్షులు యిలా తెలియజేస్తున్నారు:

"ఆంధ్రప్రాంతములోని న్యాయవాది సంఘాలు ప్రతినిధుల మహాసభ యీ నెల 28వ తేదీన గుంటూరులో జరుగుతుంది.

శ్రీ నడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావు అధ్యక్షులుగాను, సర్వశ్రీ తమ్మా రంగారెడ్డి, రామరాజులక్ష్మీనారాయణ, వడ్లమూడి గోపాలకృష్ణమూర్తి, పి. మస్తానురావు ఉపాధ్యక్షులుగాను, సర్వశ్రీ కొడాలి సీతారామయ్య, పి. హెచ్. ప్రసాద్ కార్యదర్శులుగాను, శ్రీ వంగలూరి శ్రీనివాసరావు కోశాధికారిగాను, 25 మంది సభ్యులుగల ఆహ్వాన సంఘము నిన్న శ్రీ ఎం. వి. రామమూర్తి హాజరైన గుంటూరు బార్‌అసోసియేషన్ సమావేశంలో ఏర్పాటు చేయబడింది. ప్రతినిధి రుసుము రు. 5 గాను, శ్రోతలుగా వచ్చే యితర అభ్యర్థులకు రు. 10 రుసుము నిర్ణయింపబడింది. ప్రతినిధులకు తదితర అభ్యర్థులకు భోజనవసతి సౌకర్యములు చేయబడును. ప్రతినిధుల పేర్లు, ప్రతిపాదించ దలచిన తీర్మానాలు గుంటూరు బార్‌అసోసియేషన్ కార్యదర్శికి పంపవలెను."

"ఆంధ్ర న్యాయవాది కార్యాచరణ సంఘము, యీ నెల 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు గుంటూరు బార్‌అసోసియేషన్‌లో సమావేశం అవుతుంది."

యుద్ధఖయిదీల విడుదల సమస్య

పాక్ మంత్రి సూచన

న్యూఢిల్లీ, మార్చి 18: పాకిస్తానీయుద్ధఖయిదీలను విడుదల చేయనిదే దక్షిణ ఆగ్నేయ ప్రాంతంలోని అంతర్ ప్రభుత్వ సంబంధాలలో అర్థవంతమైన మార్పులేదీ సంభవించవని పాకిస్తాన్ రాజకీయ వ్యవహారాల మంత్రి శ్రీ గులాం ముస్తఫా జటాయ్ చెప్పినట్టు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

ఈజిప్టు, విదేశాంగమంత్రి డాక్టర్ హస్సన్ ఎల్ జయ్యాత్ గౌరవార్థం రావల్పిండిలో జరిగిన విందులో ఆయన పై విధంగా అన్నారు.

యుద్ధం ముగిసిన తర్వాత యుద్ధఖైదీలు వుండడానికి వీలులేదని డాక్టర్ జయ్యాత్ చెప్పినట్టు పాక్ రేడియో వెల్లడించింది.

—:o:—

కంబోడియాలో అత్యవసర పరిస్థితి

నాంఫెన్, మార్చి18: కంబోడియాలోఅత్యవసర పరిస్థితి ఏర్పడినదని దేశాధినేత మార్షల్ లోన్‌నాల్ నిన్నరాత్రి అధికార పూర్వకంగా ప్రకటించారు.

చౌక డిపోల ద్వారా ఆహార ధాన్యాలు, చక్కెర సప్లయి — శ్రీ సరీన్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18 : అత్యవసర వస్తువుల సప్లయి పరిస్థితిగురించి వివరిస్తూ, గవర్నరు సలహాదారు శ్రీ శరీన్ నిన్న తమ ప్రకటనలో ఈ క్రింది విధంగా అన్నారు.

"రాష్ట్రంలో చట్టబద్ధమైన రేషనింగు గాని, జేవురీ రేషనింగుగాని లేదు.

అయితే బియ్యం, గోధుమ, పంచదార కొంత మేరకు గుర్తింపు కార్డుల ఆధారంగా చౌక డిపోలద్వారా ప్రజలకు విక్రయించడం జరుగుతున్నది. రాష్ట్రంలో 10,200 చౌకధర దుకాణాలున్నవి. వీనిలో జంట నగరాలలో 665 నెలకొల్పబడి వున్నవి. చౌకడిపోల ద్వారా పంపిణీచేసే బియ్యాన్ని రాష్ట్రంలోనుండె సేకరించవలసివున్నది. బియ్యం సేకరణ నిమిత్తం రాష్ట్రమును వేర్వేరు మండలాలుగా విభాగించటం జరిగింది. బియ్యపుమిల్లుల యజమానులహారు మర ఆడించిన బియ్యంలో కొంతశాతము, ఛస్తవలసి వుంటుంది. కొన్నినెలల బట్టీ కర్మాగార పరిస్థితులవల్ల, సేకరణ బాగా దెబ్బ తిన్నది. పైగా కొత్తపంట వచ్చే తరుణంలోనే యీ ఆందోళన అందులోను మిగులు ప్రాంతాలలో హెచ్చుగా వ్యాపించటం జరిగింది.

గోధుమలకు సంబంధించి, 1972 నవంబరు వరకు కేంద్ర నిల్వలనుంచి (సెంట్రల్ పూల్) నెలకు సుమారు 18 వేల టన్నులు వచ్చేది. ఈ కోటా నెలకు 8 వేల టన్నుల నుంచి 10 వేల టన్నుల దాకా తగ్గించారు. రాబీ పంటకాలంనుంచి గోధుమ టోకు వ్యాపారమును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనే నిర్ణయం జరగడంతో, రాష్ట్రానికి కావలసిన గోధుమ అంతా "సెంట్రల్ పూల్" నుంచి రావలసివున్నది. అందువేత, ఇప్పటినుంచి నెలకు హెచ్చు మొత్తంలో గోధుమ కోటా కేటాయించ వలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరటం జరిగింది.

1972 నవంబరు దాకా, చౌకడిపోల ద్వారా పంపిణీ నిమిత్తం సుమారు 27 వేల టన్నుల బియ్యం విడుదల చేయబడుతూ వుండేది. డిశంబరు, జనవరి, ఫిబ్రవరిలలో విడుదలచేసే బియ్యం మొత్తం క్రమక్రమంగా తగ్గించబడింది. ఆ మూడు నెలల్లోను, విడుదల చేసిన బియ్యం 37 వేల టన్నుల పైబడి వున్నది. ఇక ఇప్పుడు చౌకడిపోలద్వారా పంపిణీ చేయుటకు నెలనెలా అందించే బియ్యం పరిమాణం పెంచబడుతుంది.

బియ్యం, గోధుమ కాక, భారతప్రభుత్వం నుంచి లభించిన మొక్కజొన్న ప్రత్యేక కేటాయింపు నుంచి, కొంత మొక్కజొన్నలుకూడా విడుదల చేయటం జరిగింది. డిసెంబరు, జనవరి, ఫిబ్రవరిలలో మొత్తంమీద సుమారు 11 వేల టన్నుల మొక్కజొన్న విడుదల జరిగింది.

పంచదార నెలసరి కేటాయింపు11,600 టన్నులు ఆందోళన వలన పంచదార విడుదలలో కొంత ఆలస్యం, అచంకం జరిగింది. 1973 ఫిబ్రవరిలో సివిల్ విభాగం 51 లారీలను, 4 ట్రాక్టర్లను అటకాయించి 14,270 క్వింటాలుల ఆహార ధాన్యాలను స్వాధీనం చేసుకొన్నది. వివిధ ఆరోపణలపై 202 మంది వ్యక్తులను అరెస్టు చేయటం జరిగింది.

జంట నగరాలలో, పౌర సప్లయిల సిబ్బంది దుకాణాల యజమానులు నిర్ణయించిన ధరల కంటె ఎక్కువ ధరకు విక్రయించకుండా చూడటానికి, వినిమయదారులకు వస్తువులు ఇవ్వకుండా దాచటం సాగుతున్నదేమో కనిపెట్టటానికి, ఆకస్మిక తనిఖీలను సాగించింది. రెండు చౌక డిపోలను ఇటీవల మూసివేశారు. అయిదుగురు డీలర్లపై అపరాధ విధించటం జరిగింది. మొత్తం 54 మంది డీలర్లపై చర్య తీసుకొనబడింది.

ఎన్. జి. ఓ. ల సమ్మె వ్యవహారంపై ఢిల్లీ చర్చలలో "నిక్కచ్చి బేరం"

శ్రీ సరీన్‌తో శ్రీ కూర్మాచార్యులు చర్చలు జరిపే ఏర్పాటు

శ్రీకాకుళం జిల్లా టీచర్స్‌గిల్డ్ తరపున

న్యూఢిల్లీ, మార్చి 18 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల సమ్మెకు సంబంధించి ఇక్కడ జరుగుతున్న సంప్రతింపులు "నిక్కచ్చిబేరం" దశకు చేరుకున్నట్లు నిన్నరాత్రి విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఆంధ్ర ఉద్యోగుల సమ్మె ప్రారంభమయి నేటికి 102 రోజులు అయింది. ఈ 102 రోజులకాలానికి వేతనం చెల్లింపు, ఉద్యోగులపై బనాయించిన కేసుల ఉపసంహరణ, శ్రీ బి. బి. రామకృష్ణారావు బర్తరఫ్ ఉపసంహరణ సమస్యలు మాత్రమే ఇప్పుడు ఇక పరిష్కారం కావలసి వున్నాయి.

శ్రీ రామకృష్ణారావు మరో అయిదుగురు ఉద్యోగుల నాయకులు నిన్న మధ్యాహ్నం దేశీయ వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్‌తో అరగంటసేపు చర్చలు జరిపారు.

ఈ చర్చలు తిరిగి నిన్న సాయంకాలం జరుగవలసి వున్నది కాని నిన్నరాత్రి ప్రొద్దుపోయేవరకు కూడా ఇది పునఃప్రారంభం కాలేదు.

శ్రీ సరీన్‌తో శ్రీ కూర్మాచార్యులు చర్చలు జరిపే ఏర్పాటు శ్రీకాకుళం జిల్లా టీచర్స్‌గిల్డ్ తరపున

శ్రీకాకుళం, మార్చి 18 : ఉపాధ్యాయుల సమ్మె చేసిన కాలానికి సంబంధించి, ఆ కాలాన్ని ఏ విధంగా పరిగణించవలసింది, గవర్నరు సలహాదారు శ్రీ సరీన్‌తో సంప్రదింపులు జరుపుటకొరకు, శ్రీకాకుళంజిల్లా టీచర్స్ గిల్డ్, శ్రీ ఎన్. టి. పి. వి. కూర్మాచార్యులు, ఎం. ఎల్. సి. వి, హైదరాబాద్ తమ తరపు ప్రతినిధిగా నియోగించిందని జిల్లా గిల్డ్ కార్యవర్గ పదవీ నిర్వహణలో శ్రీ ఎం. సత్యం, ఎం. రామకృష్ణరావు, ఎ. ఎస్. ఆర్. వి. రమణమూర్తి తెలియజేశారు. ఉపాధ్యాయులు అనుకూలంగా అన్ని సమస్యలు నిర్ణయం కాగలవని, జిల్లా గిల్డు ఆదేశాలను ఉపాధ్యాయులు అనుసరించవలసిందనీ వారు విజ్ఞప్తి చేశారు.

—:o:—

మార్చి 19 న విజయవాడలో బంద్‌కు పిలుపు

విజయవాడ, మార్చి 18 : ఇటీవల తెనాలి, గుంటూరు, అవనిగడ్డ, ఉరవకొండ మొదలైన చోట్ల సమైక్యతాభావులనబడే అత్యల్పవర్గం వారు ప్రభుత్వ దమననీతికి అనుగుణంగా పోలీసు అధికారుల, సి.ఆర్. పి. మద్దతుతో ప్రజల మీద జరిపిన హింసాకాండకు, కాకాని విగ్రహాన్ని దవుర్జన్యపరులు బద్దలు కొడుతూ ఉండగా చూస్తూ నిలబడిన పోలీసు అధికారుల వింత దోరణికి నిరసనగాఆయా సందర్భములలో కాల్పులకు గురై మరణించిన వారి కుటుంబాలకు, గాయపడినవారికి సానుభూతిగా ఈ నెల 19 వ తేదీ సోమవారంనాడు విజయవాడలో 'సంపూర్ణ బంద్' పాటించాలని పట్టణ కార్యాచరణ సమితి పిలుపు ఇచ్చింది. వివిధ వర్గాల ప్రజలు చిత్తశుద్ధితో 'బంద్'నుపాటించి జయప్రదం చేయవలసిందిగా పట్టణ ప్రజలకు కార్యావరణ సమితి విజ్ఞప్తి చేసింది. సామాన్య ప్రజల సౌకర్యార్థం హోటళ్లు, రిక్షాలు, సిటీ బస్సులు 'బంద్' నుంచి మినహాయింపబడినవని కార్యావరణ సమితిఉపాధ్యక్షుడు శ్రీఎల్ .జి.వి.కృష్ణారావు తెలియజేస్తున్నారు.

విజయవాడ, మార్చి 18 : మార్చి 14వ తేదీరాత్రి కొంతమంది ఉద్యమకారులుగా చెప్పబడుతున్నవారు సెంట్రల్ ఎక్సైజుఆఫీసులో "ఎం. ఒ. ఆర్. " కార్యాలయంలోని రికార్డులను పెట్రోలుపోసి దగ్ధం చేసినట్లు నిన్న ఇక్కడ అధికారికంగా తెలిసింది.

పశ్చిమ గోదావరిజిల్లా విద్యార్థుల మద్దతు

తణుకు, మార్చి 18 : పశ్చిమగోదావరి జిల్లా విద్యార్థి, యువజన సమావేశం ఇక్కడ నరేంద్రచిత్రమందిరంలో జరిగింది. 500 మంది ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లా నాయకుడు శ్రీ ఎ. స్వామినాయుడు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎ. భీమేశ్వరరావు, హరిబాబు, వెంకయ్యనాయుడు ప్రసంగించారు. ఉద్యమాన్ని ఉధృతంచేసేందుకు విజయవాడ సమావేశం చేసిన తీర్మానాలను ఆమోదించారు. ఎన్. జి. వో. నాయకుడు శ్రీ జె. గాంధి మద్దతు తెల్పారు.

అనంతరం రెండువేల మంది జనంతో పెద్దపూరేగింపు జరిగింది. విద్యార్థులు, ఎన్. జి. వోలు, మహిళా సంఘ సభ్యులు, వర్తకులు, ఉపాధ్యాయులు, మైలర్లు, ఫోటోగ్రాఫర్లు, మార్వాడీలు, ఆంధ్రసేన సభ్యులు యువజనులు పూరేగింపులో పాల్గొన్నారు. ఉద్యమాన్ని ఉధృతం చేయక పోయినా, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక పోయినా ఏప్రిల్ 3వ తేదీన ఆత్మాహుతి చేసుకొన గలమని నరసాపురానికి చెందిన జైఆంధ్ర అవారి ప్రతిజ్ఞ చేశారు.

ఆర్ట్సు కళాశాలలో బహిరంగ సభ జరిగింది. వేదివేలమంది జనం హాజరయ్యారు. శ్రీ ఎ. వి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు టి. అనిరాజు, వై. రాజగోపాలరావు, ఎ. భీమేశ్వరరావు, స్వామినాయుడు హరిబాబు, వెంకయ్యనాయుడు ప్రసంగించారు. సోమవారాలలో ఆర్. టి. సి. బస్సులు ఆపానీ, రైలు బండ్లను నడవనివ్వరాదనీ, రాజీనామాలు చేయవలసిందిగా శాసన కర్తలకు నచ్చచెప్పాలని సూచించారు. "జైఆంధ్ర విప్లవం వర్ధిల్లాలి"అనే నాటకం ప్రదర్శించబడింది. (స్వ.వి.)

మార్చి 19 న విజయవాడలో బంద్‌కు పిలుపు

విజయవాడ, మార్చి 18 : ఇటీవల తెనాలి, గుంటూరు, అవనిగడ్డ, ఉరవకొండ మొదలైన చోట్ల సమైక్యతాభావులనబడే అత్యల్పవర్గం వారు ప్రభుత్వ దమననీతికి అనుగుణంగా పోలీసు అధికారుల, సి.ఆర్. పి. మద్దతుతో ప్రజల మీద జరిపిన హింసాకాండకు, కాకాని విగ్రహాన్ని దవుర్జన్యపరులు బద్దలు కొడుతూ ఉండగా చూస్తూ నిలబడిన పోలీసు అధికారుల వింత దోరణికి నిరసనగాఆయా సందర్భములలో కాల్పులకు గురై మరణించిన వారి కుటుంబాలకు, గాయపడినవారికి సానుభూతిగా ఈ నెల 19 వ తేదీ సోమవారంనాడు విజయవాడలో 'సంపూర్ణ బంద్' పాటించాలని పట్టణ కార్యాచరణ సమితి పిలుపు ఇచ్చింది. వివిధ వర్గాల ప్రజలు చిత్తశుద్ధితో 'బంద్'నుపాటించి జయప్రదం చేయవలసిందిగా పట్టణ ప్రజలకు కార్యావరణ సమితి విజ్ఞప్తి చేసింది. సామాన్య ప్రజల సౌకర్యార్థం హోటళ్లు, రిక్షాలు, సిటీ బస్సులు 'బంద్' నుంచి మినహాయింపబడినవని కార్యావరణ సమితిఉపాధ్యక్షుడు శ్రీఎల్ .జి.వి.కృష్ణారావు తెలియజేస్తున్నారు.

పెక్కులిలో ఎన్.జి.వోల ఊరేగింపు

పెక్కులి, మార్చి 18: ఎన్. జి. వోలు సమ్మె ప్రారంభించి నూరు రోజులయినందున మొన్న యిక్కడ శతదినోత్సవం జరిపారు. శ్రీ కందాళ వెంకట్రావు జై — ఆంధ్ర పతాకం ఎగురవేశారు. సంఘ పటిష్టతను సమైక్యతను కాపాడవలసిందిగా కార్యదర్శి శ్రీ కె. ముఖలింగం విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక యిబ్బందులు ఎదురయినా వ్యక్తిగత సాధకబాధకాలు ఉన్నా నూరు రోజులు సమ్మె సాగించినందుకు ఆయన ఎన్. జి.వో. లను అభినందించారు. సాయంత్రం 500 ల మంది ఉద్యోగులతో పూరేగింపు జరిపారు. జై—ఆంధ్ర నినాదాలు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆమోదించని కేంద్ర వైఖరిని నిరసించారు.

శ్రీయుతులు బి. పార్థసారధి, డి. గవరయ్య, బి. నారాయణస్వామి, పి. మహేశ్వర రెడ్డి, వై. రామస్వామిరెడ్డి, సిహెచ్. సూర్యారావులు పూరేగింపులో పాల్గొన్నారు.

—:o:—

విషం కలిసిన కల్లు త్రాగి ఇద్దరు పసిబాలల మృతి

కోటబొమ్మాళి సమీప గ్రామంలో దుర్ఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18: విషపూరితమైన కల్లు త్రాగి ఇద్దరు బాలబాలికలు మరణించిన ఉదంతం నేడు ఇక్కడకు అందిన అధికార వర్తమానం ద్వారా తెలియవచ్చింది.

శ్రీకాకుళంజిల్లా కోటబొమ్మాళి సమీపంలో గల తలతరియ గ్రామంలో ఈ నెల 4వ తేదీన ఒక గీత పారిశ్రామికుడు, తాటి చెట్ల పురుగుల బాధ నివారణ కోసం విషం ఉంచిన కుండలు చెట్లకు కట్టాడు. మరునాడు ఉదయం వాటిని అతడు కిందకు దించి పారపాడ్డామనే ఉద్దేశ్యంతో ఒక ప్రదేశంలో ఉంచాడు. ఈలోగా ఏడు ఏండ్ల బాలుడు, మూడేండ్ల బాలిక అక్కడకు వచ్చి కడలలోని విషపూరితమైన కల్లు త్రాగి మరణించినట్లు అధికారవర్గాల వారు తెలియజేశారు. కోటబొమ్మాళి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుజరాత్‌లో నాయకత్వం మార్పుకు కేంద్రం విముఖత

న్యూఢిల్లీ, మార్చి 18 : గుజరాత్‌లో నాయకత్వం మార్పు ప్రయత్నాన్ని ప్రోత్సహిస్తే, నాయకత్వం పట్ల అసమ్మతి పెరుగుతున్నట్లు కనిపిస్తున్న మైసూరు వంటి రాష్ట్రంలోపై దాని ప్రభావం ఉండవచ్చును గనుక అలా ప్రోత్సహించడానికి సిద్ధపడే దోరణిలో కాంగ్రెసు అధిష్టాన వర్గం లేదు.

గుజరాత్, మైసూరు రాష్ట్రాలలో పార్టీలో ఒక వర్గంవారు ఇప్పుడు నాయకత్వం మార్పునకు, మద్దతుకై ప్రచారం సాగిస్తున్నారు. గుజరాత్‌లో 139 మంది శాసనసభా కాంగ్రెసుపార్టీ సభ్యులలో అరవై మంది శ్రీ ఘనశ్యామ్‌లాల్‌వోజా స్థానే క్రొత్త నాయకుడు కావాలని కోరుతూ ఒక వినతి పత్రంపై సంతకాలు చేశారని తెలుస్తున్నది.

మైసూరుకు చెందిన పలువురు పార్లమెంట్ సభ్యులు నిన్న ఇక్కడ సమావేశమై, రాష్ట్రంలో మంత్రివర్గం, పార్టీ పని చేస్తున్న తీరువల్ల ప్రజలలోను పార్టీలోను "విస్తృతంగా ఉన్న అసంతృప్తిని" ప్రధానికి ఎరుకపర్చాలని నిశ్చయించుకున్నారు.

శ్రీ దేవరాజఅర్స్ స్థానే క్రొత్త నాయకుడ్ని ఏర్పాటు చేయాలని వారింకా చెప్పనప్పటికీ, సమావేశంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులలో కొంతమంది తమ తుది లక్ష్యాన్ని రహస్యంగా దాచుకోలేదు.

గుజరాత్‌లో పరిస్థితి గురించి కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్. డి. శర్మను పత్రికా విలేఖరులు ప్రశ్నించగా, రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రివర్గమునకు ఎలాంటి ప్రమాదం ఏర్పడలేదని అన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ నాయకత్వం మార్పు సమస్య ఇంకా ఉత్పన్నం కాలేదని ఆయన తెలిపారు.

గుజరాత్ మంత్రులు శ్రీచిమన్‌భాయ్ పటేల్, శ్రీ కాంతిలాల్‌ఘియాకు సంతకాల ఉద్యమముతో సంబంధం ఉన్నట్లు చెప్పబడుతున్నది.

అవసరమైతే వారిని, మరికొందరిని చర్చలకు ఢిల్లీకి ఆహ్వానించవచ్చు.

మైసూరు పార్లమెంట్ సభ్యుల నిర్ణయాన్ని గురించి తెలియజేయగా, ఆ విషయం తమకు తెలియదని డాక్టర్ శర్మ సమాధానమిచ్చారు. మైసూరుకు చెందిన వారెవరూ తమను కలుసుకొనలేదని ఆయన తెలిపారు.

మొన్న రాత్రి విమానంలో ఢిల్లీకి వచ్చిన గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ వోజా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని, శ్రీయుతులు ఉమాశంకర్‌దీక్షిత్, వై. బి. చవాన్, ఫక్రుద్దీన్ ఆలీఅహ్మద్, డాక్టర్ శర్మను కలుసుకుని నిన్న రాత్రి అహ్మదాబాద్ తిరిగి వెళ్లారు.

ఈ నెల 9వ తేది నెల్లూరు వచ్చిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు పిడతల రంగారెడ్డి జనవరి 2న కాల్పులలో మరణించినవారి జ్ఞాపకార్థం నిర్మించబడిన స్తూపానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. చిత్రంలో బస్సు యజమానుల సంఘాధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి, న్యాయవాది శ్రీ పి. వి. నరసింహం వున్నారు.

అరకులోయలో అణు విద్యుత్ కేంద్రం: అప్పలనాయుడు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 18: విశాఖపట్నం పారిశ్రామిక వాడ విద్యుత్ అవసరాలు తీర్చడం కోసం అరకులోయ ప్రాంతంలో అణు విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పాలని, శ్రీ ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పలనాయుడు నిన్న లోక్ సభలో బడ్జెట్‌పై చర్చలో మాట్లాడుతూ కోరారు. విశాఖపట్నంలో సాగుకు, త్రాగడానికి నీటి కొరత కూడా వున్నదని, అందువల్ల గోదావరి జలాలను విశాఖపట్నానికి మళ్లించడానికి గాను పోలవరం సమీపాన గోదావరిపై బరాజు నిర్మించడానికి కేంద్రం తోడ్పడాలని ఆయన అన్నారు. దీనివల్ల విశాఖజిల్లా ప్రజలకేగాక, కాలువలు ప్రవహించే ప్రాంతాలలోని ప్రజలకు కూడా సహాయం జరగగలదని ఆయన చెప్పారు.

బరాజు నిర్మాణానికి ముందుగా అభివృద్ధి పన్ను చెల్లించడానికి ఆ ప్రాంతపు రైతులు సిద్ధపడగలరని ఆయన అన్నారు.

అరకులోయ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు పుష్కలంగా అవకాశాలున్నవని ఆయన చెప్పారు. అక్కడ బాక్సైట్ నిక్షేపాలు పుష్కలంగా వున్నాయని ఆయనఅన్నారు. వాటిని వినియోగించుకొనడానికి అల్యూమినియం కర్మాగారాన్ని నెలకొల్పాలని ఆయన కోరారు.

విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి కోటి రూపాయలుకేటాయించినందుకుఆయన కేంద్రానికి కృతజ్ఞత తెలిపారు. విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీని అమలులోకి తేవడానికి అవసరమైన తక్షణ చర్యలను గైకొనాలని ఆయన కోరారు.

విశాఖపట్నంలో పోర్టులు, పెక్కు భారీ పరిశ్రమలు ఉన్నప్పటికీ, స్థానిక ప్రజలకు ఉద్యోగావకాశాలు నిరాకరించబడుతున్నాయని ఆయన ఫిర్యాదు చేశారు. అక్కడి పరిశ్రమలలో ప్రస్తుతం పని చేస్తున్న వారిలో అధిక సంఖ్యాకులు విశాఖపట్నం బయటి ప్రాంతాలకు చెందిన వారని ఆయన అన్నారు. అన్ని పరిశ్రమల్లో ఉద్యోగాలకు స్థానికులకు ప్రాధాన్యమివ్వాలని ఆయన కోరారు.

దేశంలోని కొన్ని ప్రాంతాలలో పంటల భీమా ప్రవేశపెట్టాలన్న నిర్ణయానికి హర్షం తెలిబుచ్చుతూ, పశువుల భీమా పథకాన్ని కూడా ప్రవేశ పెట్టాలని ఆయన సూచించారు.

బందరు, మార్చి 18 : అవనిగడ్డలో ప్రత్యేక ఆంధ్రవాదులపై జరిగిన దాడిని ఆంధ్రసోషలిస్టు కార్యాచరణ సమితి కృష్ణా జిల్లా సంఘం సభ్యుడు శ్రీ వడ్డి చంద్రశేఖరరావు, శ్రీమతి పాట్లూరి సత్యవతి ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు.

విద్యార్థులను నిర్బంధించడంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసించారు. అహింసాయుతంగా పోరాటాన్ని సాగించాలని కోరారు.

అధిక ధరలవల్ల ప్రజల ఇబ్బంది

గుంటూరు, మార్చి 18: నాలుగు నెలలుగా ప్రత్యేకాంధ్ర ఉద్యమం సాగుతున్న ఫలితంగా రవాణా సౌకర్యములు సరిగా సాగనందున రైతులు పండించిన పంటకు మార్కెటుసరిగాలేక యిబ్బందుల పాలవుతున్నారనిగుంటూరుజిల్లానిరుద్యోగసంఘంఅధ్యక్షులు శ్రీ ఎం. అంజిరెడ్డి, కార్యదర్శి శ్రీ ఎ. వీరభద్రప్రసాద్, శ్రీ పి హెచ్. సాయిప్రసాద్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆహారధాన్యాల ధరలు నూనె, వస్త్రు దినుసుల ధరలు ఎక్కువగా పెరిగాయన్నారు. కిరోసిన్ దొరకక యిబ్బందిగా వున్నదన్నారు. వ్యాపారస్తులు ధరలు పెంచుతున్నారనియిలాగా వారు వ్యవహరిస్తే ప్రజల ఆగ్రహమునకు గురికావలసివస్తుందని వారు పేర్కొన్నారు. వ్యాపారస్తులు ప్రజలకు అండదండగా వుండవలసిందిగా కోరుతున్నారు.

తాడేపల్లిగూడెం సభ:

శాసనసభ్యులు రాజీనామా చేయాలి

తాడెపల్లిగూడెం, మార్చి 18 : ఆంధ్రసేన మహాసభకు, జిల్లాలోని పలుప్రాంతాల నుంచి సుమారు 200 మంది డెలిగేట్సు హాజరయ్యారు. శ్రీ ఉప్పంపాటి రామకృష్ణయ్య నేటి సమైక్యతావాదులు, శ్రీమతి ఇందిరాగాంధి,కాంగ్రెసు పార్టీ వరవడిలో నడుస్తున్నారనీ ఆరోపించారు. మాజీ రాష్ట్ర డెప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఢిల్లీ యాత్రను విమర్శించారు. ఇప్పుడు తక్షణం చేపట్టే కార్యక్రమంలో ముందుగా ఆంధ్ర ఎం. ఎల్. ఏ.లు, యం. పి.లు తమ తమ పదవులకు రాజీనామా చేయాలన్నారు.

శ్రీ యస్. సుబ్బారావు మాట్లాడుతూ సమైక్యత వాస్తవం, ఆర్థిక సమానత్వంలో యివిడి వున్నదని, యీ ఉనుకు, నేటికిని పారిశ్రామిక కార్మికులకు గాని, వ్యవసాయకూలీలకుగాని కంగటం లేదనీ, దేశంలో ఏ 15 మంది పరిశ్రమల పెట్టుబడిదారులోఅందులో 87 శాతం లబ్దిని కైంకర్యం చేస్తున్నారని అన్నారు.

తాలూకా ఎన్. జి. వో.ల సంఘం అధ్యక్షులు శ్రీ కె. వి. యస్. ప్రకాశరావు,ఆంధ్రసేన కార్యదర్శి శ్రీ ఎ. వి. ఎల్. నరసింహారావు, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ బి. సీతారామశాస్త్రి (రాజమండ్రి) మున్నగువారు నేటి రాష్ట్ర రాజకీయ పరిస్థితిని గూర్చి ప్రసంగించారు.

శ్రీ తులిఆంజనేయులు సభకు అధ్యక్షత వహించారు.

—:o:—

తణుకులో ఇద్దరు విద్యార్థి నాయకుల అరెస్టు

విజయవాడ, మార్చి 18 : ఆంధ్ర విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ కె. హరిబాబునుఆంధ్ర శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థుల సంయుక్తకార్యవరణ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ కె. భీమేశ్వరరావును పోలీసులు నిన్న తెల్లవారు రూమున తణుకులో అరెస్టు చేసినట్లు ఆంధ్రవిశ్వవిద్యాలయ విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ వెంకయ్యనాయుడు తెలియ జేస్తున్నారు.

శాసనసభ్యుల రాజీనామా సమస్య: కాకినాడ సభలో వాగ్వివాదం

గందరగోళం మధ్య అకస్మాత్తుగా సభ వాయిదా

కాకినాడ, మార్చి 18: సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యాన మొన్న సాయంత్రం టవున్ హాలులో సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ కాతా జనార్దనరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

రాష్ట్రస్వతంత్రపార్టీఅధ్యక్షుడుశ్రీసుంకర సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్ర శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు రాజీనామా చేసి, రాజ్యాంగ సంక్షోభం సృష్టించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. నిరాయుధుల్లై, శాంతియుతంగా ఆందోళన జరుపుతున్న ప్రజలపై సి. ఆర్. పి. వారి అత్యాచారాలను ఆయన ఖండించారు. ప్రభుత్వం స్తంభించిపోయిన పరిస్థితుల్లో, సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తున్న ప్రధాని శ్రీమతి గాంధి విధానాన్ని ఆయన విమర్శించారు.

శ్రీయుతులు వసంత నాగేశ్వరరావు, ఎన్. శ్రీనివాసులురెడ్డి (ఎం. ఎల్. ఏ. లు) మంగళగిరి పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ జి. గంగాధరరెడ్డి మాట్లాడుతూ, శాసనసభ్యత్వాలకు రాజీనామా చేయడంవల్ల ప్రయోజనంలేదన్నారు.

శ్రీ వి. పట్టాభిరమణ, శ్రీ సుధాకరరెడ్డి (విద్యార్థి నాయకుడు) మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధనకు ఒత్తిడి చేయడానికి శాసనసభ్యులు రాజీనామా చేయడం ఒక్కటే మార్గమన్నారు.

శ్రీ సి. వి. కె. రావు (ఎం. ఎల్. ఏ.) మాట్లాడుతూ, రాజ్యాంగ సంక్షోభం ఇప్పటికే ఏర్పడిందని, దీని ఫలితంగానే రాష్ట్రపతి పాలన విధించడం జరిగిందని, శాసనసభ్యుల రాజీనామావల్ల రాజ్యాంగసంక్షోభం ఏవిధంగా ఏర్పడుతుందో తనకు అవగాహనకావడంలేదని అన్నారు.

ఈ దశలో గంటసేపు సభలో గందరగోళం జరిగింది. ప్రశాంతంగా వుండాలని శ్రీ జనార్దనరావు విజ్ఞప్తి చేసినా విద్యార్థులు, ఆంధ్రసేనసభ్యుల శ్రీ సి. వి. కె. రావుపై చేయి చేసుకున్నారు. సభ ఆకస్మికంగా ముగిసింది. శ్రీ సి. వి. కె. రావు విద్యార్థుల చర్యకు నిరసన తెలిపారు. (స్వ. వి)

సి. వి. కె. రావు ప్రభృతుల ఖండన

కాకినాడ, మార్చి 18 : శాసనసభ్యులు శ్రీయుతులు సి. వి. కె. రావు, ఎన్. శ్రీనివాసులు రెడ్డి, వసంత నాగేశ్వరరావు, మంగళగిరి సమితి అధ్యక్షుడు శ్రీ జి. గంగాధర రెడ్డి ఒక పత్రికా ప్రకటనలో ఇలా పేర్కొన్నారు.

15వ తేదీన కాకినాడలో జరిగిన మా బహిరంగసభను విచ్ఛిన్నం చేయడానికి రాజకీయ ప్రత్యర్థులు ప్రయత్నించడం గర్హనీయం. మేము ఈ సభలో మాట్లాడ తామని తెలిసి, స్వతంత్రపార్టీ వర్గం వారు ముందుగా పథకం వేసుకుని, కొందరు యువకులచేత మా సమావేశం భగ్నం చేయించడానికి కుట్ర పన్నారు. అయినా రాత్రి 7—30 నుంచి 10—45 గంటలవరకు మేమునభ కొనసాగించాము. ప్రత్యేక రాష్ట్రంకోసం ఆంధ్రప్రజలు జరిపే పోరాటంలో మేము ముందువున్నాం. అలాగే వుంటాము కూడా కాని స్వతంత్ర పార్టీ, యితర రాజకీయ ప్రత్యర్థులు తమ పాసిస్టు పద్ధతుల ద్వారా మమ్మల్ని ప్రత్యేక రాష్ట్రోద్యమం నుంచి దూరం చేయగలమని భావిస్తే,వారు పొరపాటుపడినట్టు కాగలదు. మాకు ఆంధ్ర ప్రజలపట్ల విశ్వాసం వుంది. రాజకీయ జీవనంలో కూడా మాకు అనుభవం వుంది. ప్రత్యేక రాష్ట్రం కోర్కెను అదుపుగా తీసుకొని ప్రతీత శక్తులు అధిపత్యం చెలాయించడానికి మేము అనుమతించబోము.

ప్రత్యేక రాష్ట్రం కోరే శాసనసభ్యులంతా 18న తిరుపతిలో జరిగే మహాసభకు తప్పక హాజరై, కాంగ్రెస్‌తో సంబంధం లేని శాసన సభ పార్టీని ఏర్పాటు చేసి, దాని నాయకుని ఎన్నుకోవాలి. ప్రస్తుతం పస్సెన్స్‌లో వున్న శాసనసభ సమావేశం ఏర్పాటును కోరి అసెంబ్లీలో రాష్ట్ర విభజన తీర్మానం పెట్టాలి. సమైక్యవాదులు కూడా వేర్పాటువాదులతో చేరాలి. లేని పక్షంలో వారు తమ స్థానాలకు రాజీనామా చేయాలి. ఈ కాంగ్రెసేతర శాసనసభావక్షం ఎన్. జి. వోలు ఇతర ఉద్యోగుల కోర్కెలసాధనకు సత్వర కార్యక్రమం రూపొందించి, ధరల పెరుగుదల, నిరుద్యోగంపై ఆందోళన సాగించాలి. ప్రత్యేకరాష్ట్ర సాధోద్యమం శాంతియుత పద్ధతులలో అవిచ్ఛిన్నంగా కొనసాగాలి."

—:o:—

తెలుగు ప్రజాసమితి సమావేశం

విజయపురి, మార్చి 18 :తెలుగు ప్రజాసమితి కార్యవర్గం అత్యవసర సమావేశం శ్రీ త్రిపురనేని శివప్రసాదరావు అధ్యక్షతన యిక్కడ జరిగింది.

శాతవాహన శకం అంగీకరించిన రోజు 22వ తేదీన వచ్చినది గనుక ఆ రోజు సెలవు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించాలని కోరుతూ ఆనాడు సభలు సమావేశాలు జరుపాలన్నారు. 22వ తేదీన విజయవాడలో పెద్ద బహిరంగ సభ జరుపవలచారు.

తెల

మన్నెలా గ్రామంలో జంట హత్యల కేసు

హైదరాబాద్ నగర మేజిస్ట్రేటు ముందు విచారణ ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18: హైదరాబాద్ జిల్లా తాండూరుతాలూకా మన్నెలాగ్రామంలో దమ్మ, లక్ష్మప్ప అనే భార్యభర్తల హత్యకు సంబంధించిన కేసుపై విచారణ నిమ్జ నగర ప్రధాన మేజిస్ట్రేటు, అదనపు సెషన్స్ న్యాయమూర్తి శ్రీ కె. వెంకటరమణ ముందు ప్రారంభమయింది.

ఈ జంట హత్యలను రామప్ప, కాశప్ప అనే వారు చేసినట్లు ఆరోపించబడింది.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి. సీతాపతి కేసు వాదం ప్రారంభిస్తూ, హత్య చేయబడిన ధనమ్మ నిందితుడు రామప్ప భార్య అని, ఆమెకు హత్య చేయబడిన మరొక వ్యక్తి, లక్ష్మప్పకు అక్రమ సంబంధం కలదని చెప్పారు.

నిందితుడు రామప్ప తన మేనల్లుడు కాశప్పతో కలిసి, తన భార్యను, ఆమె ప్రియుణ్ణి హత్య చేయాలని పథకం వేశారని ఆరోపించబడింది.

ప్రాసిక్యూషన్ వాదంలో ఇలా వున్నది: లక్ష్మప్ప గత సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీ రాత్రి 8 గంటలకు రామప్ప ఇంటికి వెళ్లి ధనమ్మతో మాట్లాడుతున్నాడు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం రామప్ప ఇనుప చువ్వతోను, కాశప్ప గొడ్డలితోను ఇంటిలో ప్రవేశించారు.

"నిందితుని చూడగానే లక్ష్మప్ప ఇంటి నుంచి బయటకు పారిపోతుండగా నిందితుడు అతన్ని వెంబడించి కొట్టాడు. తర్వాత లక్ష్మప్పను ఒక బహిరంగ స్థలానికి ఈడ్చుకువెళ్లారు. ధనమ్మను కూడా అక్కడకు తెచ్చారు. ఆమెను కూడా నిందితుడు కొట్టాడు. ఈ దెబ్బలవల్ల ధనమ్మ, లక్ష్మప్ప కూడా మరణించారు."

శ్రీ సత్యూర్ చంద్రశేఖర్, శ్రీ టి.ఎస్. జైసూర్య ప్రాసిక్యూషన్‌కు తోడ్పడ్డారు.

—:o:—

రాష్ట్ర సమస్యపై భిన్నాభిప్రాయాలు

శ్రీ రామస్వామికి జరిగిన విందులో వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18: శాసనమండలి అధ్యక్షులు శ్రీ లోట రామస్వామి బిటన్‌లో జరుగుతున్న కామన్వెల్త్ పార్లమెంటరీ యూనియన్ గోష్ఠికి ఎల్లుండి బయలుదేరి వెళ్లే సందర్భంలో శ్రీ పిడతల రంగారెడ్డి నిన్న సాయంత్రం జూబిలీ హాలులో ఏర్పాటు చేసిన సత్కార విందులో మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, మాజీ ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి రాష్ట్ర భవిష్యత్తును గూర్చి భిన్నమైన అభిప్రాయాలు వెల్లడించారు.

శ్రీ లోటరామస్వామి నెల రోజులతర్వాత దేశం తిరిగి వచ్చేవరికి ఆంధ్రప్రదేశ్ ఏకంగా వుంటుందో, తాము అధ్యక్షులుగా వుంటామో వుండమో, ఏమి కానున్నదో అనే సంకోచం వెల్లడించగా, శ్రీ పరసింహారావు శాసన మండలి వుంటుందని అభయమిచ్చారు.

అయితే డాక్టర్ చెన్నారెడ్డి మటుకు రామస్వామిగారు తిరిగి వచ్చేవరకు అదేవిధంగా వుండగలరని, ఈ సమస్య పరిష్కారానికి కొందరు నెలలు పడుతుందంటుంటే, కొందరు ఏళ్లు పడుతుందంటున్నారని చెప్పారు.

శాసనమండలి అధ్యక్షులు శ్రీ రామస్వామి మాట్లాడుతూ పార్టీల ఫిరాయింపు ప్రజాస్వామ్యానికే ముప్పుగా పరిణమించిన దని ఈ జబ్బు పోవటానికి విరుగుడు అన్వేషించవలసి వుంటుందని అన్నారు.

సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి రాష్ట్రంలో మల్టీ ప్రజాసిద్ధాంత ప్రభుత్వం తప్పక సత్వరం ఏర్పడాలన్నారు.

నల్లజండా తమ కంట బడినప్పుడల్లా తమ ఈ విశ్వాసం గాఢమైనదని, ఆ వాంఛ ఎంత మిక్కుటమైనదంటే గవర్నర్ సలహాదారు శ్రీ సదీప్ దగ్గరికి, ఢిల్లీ వెళ్లిపొందని ఒక నల్లజెండా తానే పట్టుకు వెళ్లాలని అనిపించిందన్నారు.

గవర్నర్ సలహాదారులు శ్రీ సదీప్, శ్రీ రావు అనేక మంది పురప్రముఖులు సత్కారానికి హాజరైనారు.

— — o:o— —

ప్రజల కష్టనష్టాలు

గవర్నర్‌కు సిటీ యూత్ కాంగ్రెస్ విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 18: హైదరాబాద్ సిటీ యువజన కాంగ్రెసు ప్రతినిధి వర్గం మొన్నను గవర్నరు శ్రీ ఖండూభాయ్‌దేశాయ్‌ని కలుసుకుని, ప్రజలకు కష్టనష్టాలు కలిగిస్తున్న విద్యుత్ కొరత, మంచినీటి కొరత, కిరోసిన్ సన్నయి కొరత వగైరాలను విపరిస్తూ ఒక నివేదికను సమర్పించారు.

మాజీ మంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి నాయకత్వము వహించిన ఈ ప్రతినిధివర్గములో కార్యదర్శి శ్రీ అబూబకర్ యూసఫ్, శ్రీ ఎస్. ఎ. ఖాదర్ ఉన్నారు.

వీరు చెప్పిన విషయాలను గవర్నరు సానుభూతితో విని, చిక్కుల నివారణకు తగిన చర్యలు తీసుకొనడానికి హామీ ఇచ్చారు.

పోలీసు కాల్పుల కేసులపై నివేదికలు

బార్ అసోసియేషన్‌లకు శ్రీ తెన్నేటి విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 18: ప్రత్యేక ఆంధ్ర ఉద్యమకారులపై లాఠీదార్జీలు జరపటానికీ, నిరాయుధులైన జనసమూహాలపై పలుపురి మృతికి దారితీసే విధంగా తుపాకీ తూటాలు జరపడానికి సంబంధించిన కేసులను అంతర్జాతీయ న్యాయవేత్తల కమిటీకి వారి అభిప్రాయం తెలుసుకొనే నిమిత్తం నివేదించాలని జై ఆంధ్ర కేంద్ర కార్యచరణ సమితి (జై. ఎ. కె. కె. ఎస్.) తీర్మానించిందనీ, కాల్పులను, లాఠీదార్జీలను ఉత్తర్వులు జారీచేసిన అధికారులు, ఆ ఉత్తర్వు చేయటంలో ఏ మేరకు నేరం చేసిన వారైనా అంతర్జాతీయ న్యాయవేత్తల అభిప్రాయం తెలుసుకునేందుకు ఈ కాల్పుల సంఘటనలను లాఠీదార్జీ సంఘటనలను నివేదించాలని తీర్మానించటం జరిగిందనీ జై. ఎ. కె. కె. ఎస్. నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పోలీసు కాల్పులు జరిగిన విజయవాడ, తెనాలి, గుంటూరు, నిడుబ్రోలు, అనంతపురం, ఒంగోలు, ఆదోని, కాకినాడ, శ్రీకాకుళం, రాజమండ్రి, ఏలూరు, నెల్లూరులలో బార్ అసోసియేషన్‌లు నియమించిన వాస్తవ వివరాల పరిశీలక కమిటీలు యిచ్చిన నివేదికల సంకలనం ఇప్పుడు ఈ అంతర్జాతీయ న్యాయవేత్తల కమిటీకి భారత పార్లమెంటుకు కూడా, ఒక సమగ్ర నివేదిక సమర్పించేందుకుగాను, జై ఆంధ్ర కేంద్ర కార్యచరణ సమితి, గాంధీనగర్, విజయవాడ—3కు, పంపించవలసిందిగా శ్రీ విశ్వనాథం, ఈ ప్రకటనద్వారా పై పట్టణాలలోని బార్ అసోసియేషన్‌ల వారికి విజ్ఞప్తి చేస్తున్నారు.

రాజమండ్రిలో 10 మంది అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 13: వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయానికి నిప్పుపెట్టిన సందర్భంగా 16వ తేదీన రాజమండ్రిలో శ్రీ దాసరి సత్యనారాయణ, మరి 9 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

15వ తేదీన కాపలిలో సమైక్యవాదుల సభను కొందరు వేర్పాటువాదులు విచ్ఛిన్నం చేయడానికి యత్నించగా పోలీసులు జోక్యం చేసుకున్నారు. పోలీసులపై గుంపు రాళ్ళు రువ్వారు. కాని పోలీసులు ఆందోళన కారులను చెదరగొట్టారు.

16వ తేదీన విజయవాడలో విద్యార్థి ఆందోళనకారులు బకింగ్‌హామ్‌పేట పోస్టాఫీసుకు వెళ్ళి టెలిఫోన్, టికిటీలద్దాలు పగులగొట్టారు.

నిన్నటి తెల్లవారు రూమున చింతపల్లి ఎల్‌గోరే రైలు స్టేషనుకు ఎదుట కొందరు దుండగులు ఫిష్‌ప్లేట్లు, డాగ్‌స్పికర్స్, కీలు దొలగించారు. రైల్వే పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్లి దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఫ్రంట్

మార్క్సిస్ట్ పార్టీ విజ్ఞప్తి

కలకత్తా, మార్చి 18: వామపక్ష, ప్రజాస్వామిక శక్తులన్నీ ఏకమై పాలకపక్షమైన కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా జట్ట సంఘటనగా రూపొందాలనిమార్క్సిస్టు కమ్యూనిస్ట్ పార్టీ కేంద్ర సంఘం విజ్ఞప్తి చేసింది.

కాంగ్రెసు పార్టీ తీవ్రమైన దమననీతి, నిరంకుశత్వం, ఏకపక్ష నియంతృత్వంకు పాల్పడుతున్నదనుచు స్వేచ్ఛకు పెద్దప్రమాదం ఏర్పడిందని పేర్కొంటూ కేంద్ర సంఘం ప్రకటించింది.

అభివృద్ధికి పెట్టుబడిదారీ మార్గాన్ని అనుసరించాలన్న పాలకపక్షం సంకల్పం 5వ ప్రణాళిక విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృక్పథంలో స్పష్టంగా వెల్లడైందని కేంద్ర సంఘం విమర్శించింది.

కేంద్ర సంఘం 7 రోజుల పాటు బీహార్‌లోని ముజఫర్‌పూర్‌లో సమావేశమైంది. ఈ సమావేశం మార్చి 15న ముగిసింది.

కడపలో రాజగోపాలరెడ్డి ఇంటిపై నాటు బాంబులు

వేర్పాటువాదుల లక్ష్యం: మాజీమంత్రి అంజయ్య విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18: ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అభ్యుదయ విధానాలు, కార్యక్రమాల అమలుకు అటంకాలు సృష్టించటమే వేర్పాటు వాదుల ప్రధాన లక్ష్యమని మాజీ కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య ఐ. ఎన్. టి. యు. సి. కార్మికులకు హెచ్చరిక చేశారు.

శ్రీ అంజయ్య బుధవారంనాడు గాంధి భవనంలో ఐ. ఎన్. టి. యు. సి. కార్మికుల సమావేశంలో ప్రసంగించారు. రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు, శాసన మండలి సభ్యుడు అయిన శ్రీ టి. గోవిందసింగ్ అధ్యక్షత వహించారు.

శాసన సభ్యుడు శ్రీ ఆంజనేయులు, రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. కార్యదర్శులు శ్రీయుతులు సి.వి.కృష్ణారావు, కె. ఎం. ఖాన్, శ్రీ వెంకటేశం, సర్వారెడ్డి ఇతర కార్మిక నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

మార్చి 25వ తేదీన గుండిభవన్‌లో జరుగనున్న ఐ. ఎన్. టి. యు. సి. కార్మికుల సభకు హాజరు కావలసిందని కార్మికులకు వారు విజ్ఞప్తి చేశారు.

విత్యావసర సరుకులను కంట్రోలు ధరలకు పంపిణీ చేయించాలని సమావేశం కోరింది.

———:o:———

వెనుకబడిన వర్గాల కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18: ఆంధ్రప్రదేశ్ హరిజన, గిరిజన, అల్పసంఖ్యాక, వెనుకబడిన వర్గాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఈనెల 24వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ఇక్కడ శాసనసభ్యుల సూచన మేరకు జరుగుతుందని కన్వీనర్ మాజీమంత్రి శ్రీ జి. రాజారాం తెలియజేస్తున్నారు.

తణుకులో బాంబు కేసు

16 మందిపై నేరం దాఖలు

తణుకు, మార్చి 18: తణుకులో బాంబు కుట్రకేసుక్రింద 16మందిపై కేసుపెట్టారు. సి. శ్రీరాములు, సి. గంగాధరరావు, ఎం. సుబ్బారావు, ఎస్. రామకృష్ణ, మండల రామకృష్ణ, సి. వెంకటేశ్వరరావు, సి. భగవంతరావు, డి. సుబ్బారావు, సి. చంద్రమోహన్ బాబు, చల్లా జగన్నాథరావు, ఏలూరుజోగులు, కె. సత్యనారాయణ, బి. భగవానులు, టి. ఆనిలాజ, ఎ. వి. వి. సత్యనారాయణ. వీరికి జెంబులు నిరాకరించారు. వీరిపై 120 సెక్షన్ (బి, 121, 122 ఐ. పి. సి. బాంబు కుట్రకేసు పెట్టారు. (స్వ.వి.)

ఏప్రిల్ 7న భుట్టో ఇరాన్ ప్రయాణం

న్యూఢిల్లీ, మార్చి 18: అధ్యక్షుడు శ్రీ భుట్టో ఏప్రిల్ 7వ తేది నుంచి ఇరాన్‌లో పర్యటిస్తారని పాకిస్తాన్ వైపున్నుంచి తెల్పింది.

15 మాసాల క్రితం శ్రీ భుట్టో పాకిస్తాన్ అధ్యక్షునిగా స్వీకరించిన అనంతరం ఇరాన్ సందర్శించడం ఇది మూడవసారి.

ఇరాన్‌షా ఈ మధ్యకాలంలో రెండుసార్లు పాకిస్తాన్ సందర్శించారు.



మార్చి 4న కడపజిల్లా పులివెందులలో కాగడాల పూలేగింపు. కార్యాచరణ సంఘాధ్యక్షుడు శ్రీ రామస్వామి రెడ్డి, ఆంధ్రసేన అధ్యక్షుడు డాక్టరు బి. సోమిరెడ్డి నాయకత్వం వహించారు.

భూసంస్కరణల ద్వారా పంపిణీచేసే మిగులు భూమి సాగుకు తోడ్పాటు

న్యూఢిల్లీ, మార్చి 18: మిగులు భూమి పంపిణీ చేయబడినప్పుడు, ఆ భూమి పొందే వారు విజయవంతంగా వ్యవసాయం చేయడానికి వీలుగా వారికి ఆర్థిక సహాయం, తదితర సహాయం చేయడానికి ఒక కార్యక్రమాన్ని ప్రణాళికా సంఘం రూపొందిస్తున్నట్టు తెలియవచ్చింది.

1973 డిసెంబర్‌నాటికి భూసంస్కరణల చివరిదశ పూర్తి అయిన తర్వాత, లభ్యమయే మిగులుభూమి పునఃపంపిణీకి మదింపువేయవలసింది రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చిన్న రైతుల అవసరాలు తీర్చడంలో కేంద్రానికి తోడ్పడడం మాత్రమే కాక, అయిదవ ప్రణాళికా కాలంలో చేపట్టే సమగ్ర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు తమ పాలనా యంత్రాంగాన్ని పటిష్టం చేస్తాయి.

అన్ని రాష్ట్రాలలోను సవరించిన భూ గరిష్ట పరిమితి శాసనాలు అమలు జరిగిన తర్వాత పునః పంపిణీకి లభ్యమయ్యే భూమిని మదింపు చేయడం జరిగింది. 13 రాష్ట్రాలు 3528000 ఎకరాల మిగులు భూమి వున్నట్టు తెలియజేశారు. ప్రణాళికాసంఘం 50 లక్షలఎకరాలు పురోగమిస్తుందని అంచనా వేస్తోంది.

భూమి లేని వ్యవసాయకార్మికులకు భూమి కేటాయింపు జరిగినతర్వాత, వారికి సేద్యానికి అవసరమైన పరికరాలకొనుగోలుకు స్వల్పకాలిక పరపతి సౌకర్యం కల్పించాలని తలపెట్టారు. ఇందుకోసం 15 కోట్ల రూపాయలు కేటాయింపు చేస్తారు.

భూమి అభివృద్ధికి, నీటిపారుదల, కమ్యూనికేషన్ సౌకర్యాల కల్పనకు, 75 కోట్ల రూపాయలు కేటాయించగలరు.

1973—74 ఆర్థిక సంవత్సరంలోనే భూ గరిష్ట పరిమితి శాసనాలవల్ల ప్రయోజనాలు పొందేవారికి ఆర్థిక సహాయ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రణాళికాసంఘం ఆతురత చెందుతున్నది.

———:o:———

శాసనసభ్యులు రాజీనామా చేయాలి

ఏలూరుపట్టణ కార్యాచరణసమితి కార్యదర్శి విజ్ఞప్తి

ఏలూరు, మార్చి 18: శ్రీ సి. వి. కె. రావు ప్రభృతుల దుందుడుకు ప్రకటనలకు వెనుకతిత్తి తొందరపడి, ఇప్పటి ప్రజా ఉద్యమం తీవ్రతను తగ్గించడంగాని, బాధితో రంగం నుంచి విరమించే పరిస్థితి నిర్మయంగాని తీసుకొనరాదని, శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ అప్పన్నగార్లకు ఏలూరు పట్టణ కార్యాచరణసమితి కార్యదర్శి శ్రీ మిలకల దేవేంద్రరావు విజ్ఞప్తి చేశారు.

శ్రీ సి. వి. కె. రావు నలభై దేశాల్నుంచి ప్రజలతో పాసుపు దారులు, స్వాతంత్ర్య పోరాటాలు అంటూ ప్రస్తుత ఆంధ్రోద్యమ నాయకులను శ్రీ తెన్నేటి ప్రభృతులపై రాళ్ళు విరటం ఆంధ్రప్రజల దురదృష్టకరమని, శ్రీ దేవేంద్రరావు పేర్కొన్నారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సిద్ధాంతకు సమ్మతించే శాసనసభ్యులంతా తక్షణం రాజీనామా చేసి, ఈ సమస్యపై వెంటనే ఎన్నికలు జరిపి ఏమేమిటో కోరుకుంటే వుక్కారు నేటి ప్రస్తుత సంక్షోభానికి పరిష్కార మార్గమని అయిన సూచించారు.

ఈ సందర్భంలో శ్రీ సి.వి.కె. రావు ప్రభృతులు కొంత సమయం వహించి శ్రీ తెన్నేటి, అప్పన్న, బి. వి. సుబ్బారెడ్డి, ప్రభృతులను సంప్రదించి కృషి చేసి ప్రజల విశ్వాసాన్ని పొందవలసి కృషి చేయాలని అయిన విజ్ఞప్తి చేశారు.

———:o:———

న్యూయార్క్, మార్చి 18: పాకిస్తాన్‌కు తరిగి ఆయుధాలు సరఫరా చేయాలని నిక్సన్ ప్రభుత్వము దైవాన్న నిర్ణయం "చికాకు పరచే మొకంజ" అని న్యూయార్క్ టైమ్స్ పత్రిక నేడు పేర్కొన్నది.

పార్టీల మారిండి

న్యూఢిల్లీ, మార్చి 18: బహుళ పార్టీ పెంటు ప్రస్తుత సమావేశంలో నే పార్టీల ఫిరాయింపు నిరోధం బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టగలదని హోంశాఖ మంత్రి శ్రీ ఎస్. హెచ్. మెస్సీర్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ప్రత్యేకాంధ్రకై తీవ్రతర ఉద్యమం

సామర్లకోట సభలో సుంకర ఉద్బోధ

కాకినాడ, మార్చి 18: ప్రత్యేక ఆంధ్రకై ఆందోళనను ప్రజలు తీవ్రతరం చేయాలనీ, ఈ పవిత్ర లక్ష్య సాధనకై ప్రజలు ఏలాంటి త్యాగాలనయినాచేయాలని ఆంధ్ర కేంద్ర కార్యాచరణసమితి,ఆంధ్రస్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ సుంకర సత్యనారాయణ మొన్న సామర్లకోటలో విద్యార్థి సంఘం ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో ఉద్బోధించారు.

మూడుకోట్ల ఆంధ్రప్రజలు ఏకగ్రీవంగా కోరుతున్న కోరికను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పెడచెవిపెట్టి ప్రజాస్వామ్య విరుద్ధంగా నిరంకుశంగా ప్రవర్తిస్తున్నారని, ఆయన వివరించారు.

విద్యార్థి నాయకుడు శ్రీ శంకర్‌బాబ్జీ స్వాగతం పలికారు.

ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ ప్రకాశచంద్రతళుపది మాట్లాడారు.

అధ్యక్షత వహించిన శ్రీ ఎన్. ఆర్. వై. రామలింగప్రసాద్ ప్రసంగిస్తూ,ఈ ప్రత్యేక రాష్ట్రోద్యమం భారతప్రజలు,ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుంటూనే కోల్పోతారో తేల్చి చేసే పరీక్ష అని అన్నారు.

విద్యార్థి నాయకుడు శ్రీ ఎం. జె.ప్రసాద్ వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

రాష్ట్రంలో జనసాంద్రత సేకరణ జరపాలి

మహబూబ్‌నగర్ జిల్లా నాయకుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

మహబూబ్‌నగర్, మార్చి 18: మహబూబ్‌నగర్ జిల్లాలోని శాసనసభ్యులు, పంచాయతీ సమితుల అధ్యక్షులు గత గురువారం నాడు సమావేశమై ఆంధ్ర నాయకులు ఢిల్లీనుంచి తిరిగివచ్చిన తర్వాత రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిపై చర్చించారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. కె. రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఉభయ ప్రాంతాలలోని శాసనసభ్యులలో ఎక్కువమంది రాష్ట్ర విభజనను కోరుతున్నారని, అందువేత ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి కేంద్రం జనసాంద్రత సేకరణ జరపాలని ఈ సమావేశంలో పేర్కొన్నారు.

ఈ సమావేశానికి హాజరైనవారు వారు రైనారు:—

వీరు శ్రీయుతులు ఇబ్రహీమ్‌అలీఅన్సారీ (మాజీ మంత్రి), ఎన్. సరస్సు, సర్వారెడ్డి (శాసనసభ్యులు), కె. రామకృష్ణారెడ్డి, జె. రంగనాథరెడ్డి, కె. శ్రీనివాసరెడ్డి, బాలస్వామిరెడ్డి, నరహరిరెడ్డి, డి. ముకుందరెడ్డి, రామచంద్రయ్య, జనార్దనరెడ్డి, అమరనాథరెడ్డి, రామారెడ్డి, జంగారెడ్డి, గోపాల్‌రెడ్డి (సమితి అధ్యక్షులు).

———:o:———

కొయ్యలగూడెంలో అభ్యుదయ సేవా సమితిసభ:ఊరేగింపు

కొయ్యలగూడెం, మార్చి 18: కొయ్యలగూడెంలో అభ్యుదయ సేవాసమితి ఆధ్వర్యమున జైఆంధ్ర నినాదాలతో పురేగింపు జరిగినది.

శ్రీ కొల్లూరి గెంటయ్య జైఆంధ్ర పతాకం ఎగర వేశారు. శ్రీ పి. బి. రంగనాథార్యుల అధ్యక్షతను సభ జరిగినది. శ్రీ మేకల గోపాలరావు సభాప్రారంభోత్సవం చేశారు. శ్రీ కె. యస్. అప్పారావు మాట్లాడారు. శ్రీ నాయుడు పిరన్న స్వాగతం పలికారు. శ్రీ బొమ్మ సర్వేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

నా కెంతో ఇష్టం-చంచల నయనాలపై మెరిసే జోడు
...మరి మజామజాగా ఉండే గోల్డ్ స్పాట్
is the registered trademark of Parle Bottling Co. Pvt. Ltd.

ప్రారంభించండి!
త్రివిధోపయుక్తమైన
నికో సబ్బుతో మీ చర్మ
సంరక్షణ

నికో సబ్బు వక్కటే మిగతా సబ్బుల కంటే ఎక్కువగా మీ చర్మాన్ని సంరక్షిస్తుంది.
సబ్బుల లాభాలు పరీక్షించండి

	నికో సబ్బు	మామూలు సబ్బు
1. క్రిమి సంహారిణి చర్య	అత్యధిక శక్తివంతమైన క్రిమి సంహారక చర్యగలది.	క్రిమి సంహారక శక్తి శూన్యం.
2. దుర్గంధ నిర్మూలన చర్య	చర్మమును సంపూర్తిగాను, నాజూకు గాను శుభ్రపరుస్తుంది.	దుర్గంధ నిర్మూలన చర్య చాల తక్కువ
3. శుభ్ర పరచే చర్య	చర్మ దుర్గంధాన్ని నిర్మూలించి రోజంతా తాజాగా ఉంచుతుంది.	చర్మాన్ని పై పైన మాత్రమే శుభ్రపరుస్తుంది.

గుర్తుంచుకోండి—
నికో సబ్బు వీటి బారి నుండి రక్షిస్తుంది:
- చిన్న చిన్న చర్మపు అంటు వ్యాధులు
- చుండ్రు
- మొటిమలు
- చెమట పొక్కులు

TRIPLE ACTION
NEKO®
The Original Antiseptic Soap
PARKE-DAVIS
JAISONS-315-TEB
® Regd. Trade Mark, Regd. Users—Parke Davis (India) Ltd., Bombay-7.

ఇప్పుడే నికో సబ్బు వాడటం అలవాటు చేసుకోండి.

చైనాతో సత్సంబంధాల ఆవశ్యకత!

భారత ప్రభుత్వం పెకింగ్‌తోసంబంధాలను ఎంత త్వరగా మెరుగు పరచుకొన గలరు అనేదే ఇప్పుడు భారత విదేశాంగ విధానానికి గీటురాయి. అంటే భారతదేశం మోకరిల్లి, చైనా క్షమాభిక్ష నడుగవలసిన కాలం. కానీ భారత ఉప ఖండంలో చైనా ప్రమేయం చాలా ఎక్కువగా వున్నదన్నది మాత్రం నిజం. అయితేనే చైనాని అక్ష్యం చేయడం తుత్తుంకాదు.

పాకిస్తానుకు ఆయుధాలను, ఆర్థిక సహాయాన్ని చైనా అందిస్తోంది. పాకిస్తానీలు చైనా సహాయంమీద ఎక్కువగా ఆధారపడి వున్నందువల్ల వారు భారతదేశం పట్ల వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నారు. ఇక నేపాల్ తీసుకుంటే అక్కడా చైనా వారి ప్రమేయంవుంది. నేపాలీయ భారతదేశం, పెకింగ్‌ల విషయంలో తటస్థంగా వుండేటా చైనా వారు చేశారు. శ్రీ లంకకు తగు సహాయం చేస్తామని, వాగ్దానం చేశారు. శ్రీ లంకలో మైత్రికి చిహ్నంగా బండారనాయకే స్మారక మందిరం కట్టించారు. కొన్ని గన్‌బోట్లు కూడా ఇచ్చారు. చైనాతో పోటీపడి రష్యావారూ శ్రీ లంకకి మిగ్ విమానాన్ని ఇచ్చారు.

ఇక బర్మా వుందంటే వారికి కూడా చైనా పెద్ద దిక్కులాగా వ్యవహరిస్తోంది. అయితే సహాయం మాత్రం అట్టే సరఫరా చెయ్యడం లేదు.

బాంగ్లాదేశ్‌లోనూ మావోయిస్టులు వున్నారు. మనకి వచ్చే వార్తలు ఎమ్మెదగినవే అయితే, ఈ వార్తలవల్ల ముజీబ్ ప్రభుత్వం బాంగ్లాదేశ్‌లోని చైనా అనుకూల వర్గాన్ని అణచలేకపోతోందని, తెలుస్తోంది.

వీటన్నిటిని బట్టి చూస్తే భారతదేశం చుట్టూ వున్నదేశాలతో చైనా ప్రాబల్యం ఎక్కువగానే వున్నదని, దీనిని కొట్టి పారెయ్యడానికి వీల్లేదని, బోధ పడుతుంది.

చైనా వారి ఉద్దేశ్యం ఏమిటోఇంత వరకూ భారత విధాన నిర్ణేతలకు అంతు బట్టలేదు. భారతదేశం ఏమి చేసినా చైనానించి సముఖమైన సహకారం లభించడం లేదు. ఈ సందర్భంలో ఇటీవల టోకియోలో భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరన్ సింగ్, చైనాతో సంబంధాలు త్వరలోనే మెరుగుపడగలవని చేసిన ప్రకటన గమనార్హం. శ్రీ స్వరన్‌సింగ్ జపాన్ పర్యటన సందర్భంలో ఈ ప్రకటన చేశారు. ఎందుకంటే జపాను వారుకూడా చైనాతో సంబంధాలను మెరుగుపరచు కొనడంలో ఆసక్తి చూపిస్తున్నారు.

భారతదేశం రష్యాతో సంబంధాలను వదులుకోవనవరం లేకుండానే చైనాతో సంబంధాలు మెరుగుపరచుకోవడం సాధ్యమేనని ఢిల్లీలోని చైనా పరిశీలకులు అంటున్నారు.

భారతదేశంతో సంబంధాలను గురించి చైనా పాలిట్‌బ్యూరోలో విభేదాలు వచ్చాయని, తూర్పు ఆసియాలోపా పరిశీలకులు కొందరు చెప్తున్నారు. పాలిట్‌బ్యూరోలో సభ్యులు కొందరుభారత్‌తో సంబంధాలు మెరుగుపడాలని కోరుతున్నారట.

భారతదేశంతో చైనా సత్సంబంధాలు నెలకొల్పుకోవడానికి, రష్యావారు ప్రతిపాదించిన ఆసియా సమిష్టి భద్రతా విధానంలో భారతదేశం ప్రముఖపాత్ర వహించదు అని భారత ప్రభుత్వం హామీ యివ్వాలని చైనా భావిస్తున్నట్టు కనిపిస్తోంది.

ఆసియాలో రష్యావారు పెట్టుకున్న లక్ష్యాలు మూలంగా తమకు ముప్పు వాటిల్ల వచ్చునని, చైనా భయం. రష్యా తన స్వప్రయోజనానికి ఢిల్లీని వాడుకుంటుందేమోనని, వారి అనుమానం. అయితే ఇది వారు తరచు చేసే ఆరోపణే. దీన్ని పట్టే పట్టించుకోనవసరం లేదు. కానీ రష్యావారు చైనా—రష్యా సరిహద్దులతో 10 అక్షర సైన్యాన్ని కేంద్రీకరించి వందువల్ల రష్యాతోమరో యుద్ధం వస్తుందేమోనని చైనావారు భయ పడుతున్నారు. దీనిని అలక్ష్యం చేయడానికి వీలులేదు.

భారత్—చైనా సంబంధాలకు అవరోధం కలిగించే మరో చిన్న సమస్యవుంది. ఇది భారతదేశంలోని టిబెట్‌కి సంబంధించినది. భారతదేశం టిబెట్‌మీద ఆశలు పెట్టుకుందని చైనా రేడియో చాలా సార్లు ఆరోపించింది. అందువల్ల ఈ విషయంలో పెకింగ్ భయాన్ని పోగొట్టేందుకు భారతదేశం హామీ ఇవ్వాలి.

చైనా వారు జాగ్రత్త పడవలసినది ఒక్క రష్యాదేశం గురించి మాత్రమే. చైనా ఇతర దేశాలతో తన సంబంధాలను నిర్ణయించుకునేటప్పుడు, చైనాకి ముప్పువాటిల్లి నప్పుడు ఆదేశం ఎంత వరకు రష్యాను ఎదిరించి తమకు అండగా నిలువగలదు అనే ఒక్క విషయాన్నే చూస్తుంది.

చైనాకి, రష్యాకి వచ్చిన సరిహద్దు తగాదాలతో ఇంతకుముందు భారత్ రష్యానే సమర్థించింది. దానిని ఢిల్లీలోని చాలా మంది అంత ముఖ్యమైన విషయంగా భావించక పోవచ్చునుగాని, భారత్—చైనా సంబంధాలలో ఇదిచాలా ముఖ్యమైన విషయమని చైనా పరిశీలకులు అంటారు.

ఇప్పుడు ఆసియాలో కొత్తగా ఏర్పడిన బలాబలాల స్థితి దృష్ట్యా భారత విధాన నిర్ణేతలు ఒకొక్క పరీక్షనుఎదుర్కోవలసి వుంది. ఈ విధానవిర్ణేతలు ఏలాగో ఒక లాగు వాషింగ్టన్, మాస్కో, పెకింగ్ దేశాలతో ఒకేసారిగా సత్సంబంధాలను స్థాపించుకోవలసిన ఉన్నది. పాత విధానాలని, పువరుదాటించినందువల్ల, పాత నినాదాల్ని తిరిగి పల్లె వేసినందువల్ల ప్రయోజనంలేదు. పరిస్థితి తరిత గతిన మారుతున్నందువల్ల పాతసిద్ధాంతాలు పనికిరావు.

(అ. ఫీ.)

ప్రకాశ్ చంద్ర

పాఠకుల లేఖలు

తప్పు ఇది!

ఆర్యా, ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రానికి ఏర్పడిన క్లిష్టపరిస్థితిని పరిశీలిస్తే, ఆంధ్ర రాష్ట్రభవిష్యత్తు చాలా అయోమయంగానూ, అగమ్యగోచరంగానుఉన్నది. ఒక ప్రక్క చదువు, పండ్లల లేక విద్యార్థులు, వేకోక ప్రక్క జీతాలు లేక ఉద్యోగులు, నాలుగు నెలలనుండి పడరాని ఇక్కట్లకు గురిఅవుతుంటే, అమూల్యమైన కాలాన్ని వృధాచేస్తూ, సత్ఫలితాన్ని ఆశిస్తున్న మన నాయకులను నిరుత్సాహపరుస్తూ కేంద్ర నాయకులు ప్రవర్తిస్తున్నారంటే, అది కేవలం వారి మెండితనానికి మూఢభక్తానికి నిదర్శనమే కాదు, ఆంధ్రులను అవమానపరచి, అవహేళనలు చేయడమే.

ఇన్ని కష్టనష్టాలను అనుభవిస్తున్నానని, చలించకుండా, ధైర్యాన్ని విడనాడకుండా విద్యార్థులు, ఉద్యోగులు, స్త్రీలు, వృద్ధులు, సమైక్యం, నిరాహారదీక్షలను కొనసాగిస్తున్నారంటే ప్రత్యేకాంధ్రరాష్ట్ర సాధనాభిలాష వారి మనస్సులలో ఎంత ప్రగాఢంగా నాటుకొనిపోయిందో నిజమవుతుంది. యావదాంధ్ర ప్రజలు మనసా, వాచా, కర్మణా ఈ ఉద్యమానికి సంపూర్ణ సహాయసహకారాలను అందజేస్తున్నారనడానికి ఇంతకన్న నిదర్శనమేం కావాలి? వాస్తవానికి, దీనిని ప్రజాఉద్యమం కాదనే వారిని అజ్ఞానులనక ఇంకేమనాలి? మాటికి 99 పంతుల మంది ఇరు ప్రాంతాలవారూ మనస్ఫూర్తిగా విభజన కోరుతుంటే, మిగిలిన ఒక పంతులవారు, కేంద్రప్రభుత్వం నుండి వత్తిడి సామ్యంతో ఆర్భాటంగా సభలూ, సి. ఆర్. పి. వారి రక్షణతో వూరేగింపులూ జరిపితే రాష్ట్రవిభజన ఆగిపోతుందా? డబ్బుకోసం కక్కుర్తిపడి అట్టి మహాశయులకు హాజరైనవారిని ఆంధ్ర ప్రజలు ఎన్నటికీ క్షమించరు. దీనికి దోహదం చేస్తున్న కేంద్ర నాయకులకు కూడా భవిష్యత్తు లేదు. ప్రజల సొమ్ముతో ప్రజా వినాశానికి ఖర్చుపెట్టే ప్రభుత్వం ప్రజాస్వామ్య ప్రభుత్వం ఎలా అవుతుంది? నేడు ఉద్యమాన్ని నిర్వహిస్తున్న మన నాయకులుమధ్య సహస్పర్థలు, అభిప్రాయభేదాలు తెచ్చేందుకు, ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించేందుకు కేంద్ర నాయకులు ఉద్యోగిస్తున్న కుటిల యుక్తులన్నీ కొంతవరకు పనిచేస్తే చేసి ఉండవచ్చేమోగాని, ఆంధ్ర, తెలంగాణ ప్రజలలో నాటుకుపోయిన ప్రత్యేకాంధ్ర వాంఛాపృక్షాన్ని ఎంతమాత్రం కదిలింపలేవు. వారు చేస్తున్న ప్రయత్నాలన్నీ తుషారంలో వోడ నడుపుటవంటివి. కొండతో పోట్లాట ఢీకొనడం వంటివి. ఆంధ్ర రాష్ట్ర అవతరణ తథ్యం. అదే ఆంధ్రప్రజల లక్ష్యం.

జై ఆంధ్ర! జై తెలంగాణా!

(మద్రాసు.600034) జె. సత్యమూర్తి.
154, మహలింగపురం.

శభాష్ ఇందిరమ్మ

ఆర్యా, ఆంధ్రప్రదేశ్‌లో వుద్యమము చాలాకాలముగా సాగుచున్నది. దీనికి కేంద్ర ప్రభుత్వమువారుగాని, రాష్ట్ర పతిగాని సరైన పరిష్కార మార్గము కనుగొనలేకపోయినవారైరి.

మా స్త్రీజాతి అంతా కలిసి కడచిన పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలలో అవుదూడకు ఓట్లను ఇచ్చినాము. మా మగవారు వలదన్నప్పుడు వాళ్ళ మాట పెడచెవినిపెట్టి ఇందిరమ్మను ఆంధ్రప్రదేశ్‌లో 287 స్థానములోని 219 స్థానములకు, అసెంబ్లీలోను, నూటికి ఎనభై శాతానికి పార్లమెంటు స్థానములలోను గెలిపించితిమి. అందుకు ఆమె మమ్ముల్ని నవ్వులపాలు చేసినారు. మాకు రాజధాని హక్కులు లేకుండా చేసినారు. స్త్రీ జాతికి అపకారము చేసిన వారైనారు. మాకు తలవంపుగా నున్నది. నీటికి మాటికి మగవారియొక్క నిమర్శకు గురియగుచున్నాము.

మగవారితో సమాన హక్కులు మేము అనేకసార్లు వాదించినాము. ప్రతిదానికి మీ ఇందిరమ్మ భలేపనిచేసినారు అని మమ్ముల్ని నిందించుచున్నారు. ఈ సారి కూడ ఇందిరమ్మకే మీ వోట్లను వేయండి అని మాట్లాడు చున్నారు.

అక్కడికీ మేము ఇందిరమ్మ న్యాయం చేకూర్చగలరని చెప్పుచునే యున్నాము. కాని మీ ఇందిరమ్మ ఎన్నాళ్ళకు న్యాయం చేకూర్చగలదో చెప్పండి అనుచున్నారు.

సి. ఆర్. పి. వారు నుహిళలు పికెటింగు జరుపుచున్నపుడు లాటీచార్జీ చేయుచున్నారు. అపుడు అనేక స్త్రీలు దెబ్బలు తినుచున్నారు.

ఇప్పటికి అయినదేదో అయిపోయినది. ఇకముందైన ప్రధానిరాష్ట్ర విభజనచేసి స్త్రీ జాతికి కీర్తి ప్రతిష్ఠలు సమకూర్చి, ప్రత్యేకాంధ్ర రాష్ట్రములో స్త్రీ సంక్షేమమునకు పాటుపడగలరని అపుడు ప్రజలందరును "శభాష్ ఇందిరమ్మ" అనునట్లు చేసి, ఈ సారి ఎన్నికలలో ఇందిరమ్మకే మన వోట్లు అనునట్లు, స్త్రీ పురుష భేదము లేకుండా అందరును ఇందిరమ్మకే ఓటు వేయనట్లు, చేయుగలరని నా ప్రార్థన.

(పడమట, విజయవాడ.6) నాగేంద్రమ్మ.
కేరాఫ్ సిహెచ్. సుబ్బారావు,
కట్టెలఅడితి,

జయ మో— వీరస్వర్గ మో

కదనరంగాన కాలిడినాము
కత్తుల్లాంటితూటాలకు ఎదురునిలిచినాము
గుండులాంటి గుండెలను యెదురొడ్డినాము
ప్రాణాలను సైతము బలిపెట్టినాము.

ముక్కోటి ఆంధ్రులమాట ఒకే బాట
ఆ బాట కావాలి మనకు పూలబాట
ఆ బాట రావాలి— అంతవరకు పోరాడాలి
అనుకున్నది సాధించి ఆనందించాలి.

మంచితనముకోరి ప్రేమను పంచి
యిచ్చాము
ఏమిచేసినా సహించి ఏమనక వోర్చుకున్నాము
మితిమీరినారు— మించిపోయినారు
తెలుసుకున్నాము నిజం— వీడకూడదు పంతము.

ఎమ్. వేంకటేశ్వర్లు,
ఎల్. బి. ఎస్. నగర్,
శ్రీ సాయిబాబా టాకీస్ రోడ్.
(కర్నూలు)

ఏవరు జాధ్యులు?

ఆర్యా! ఆంధ్రుల ప్రజాభీష్టాన్ని కాలదన్ని ముల్కీ చట్టమును లోకీసభలో ప్రవేశ పెట్టడముతో, అంతవరకు శాంతియుతముగా కరుగుతున్న ఉద్యమము తీవ్రతరమై, సి. ఆర్. పి. రాకతో తీవ్రతమమై, కొందరు కాంగ్రెసు నాయకుల కవ్వింపు ప్రకటనలతో దవుర్వ్యవహారమై ధరించి 300 మంది ప్రాణములను బలిగొని, కేంద్ర—రాష్ట్ర ప్రభుత్వముల అపార ఆస్తి నష్టమునకు కారణమైనది. రాపున రైల్వే, తపాలాశాఖల ఆస్తినష్టమునకు ఆంధ్రప్రజలొక్కరే బాధ్యులుకారు. అటువంటప్పుడు ఆంధ్రప్రాంతములోని రైల్వే స్టేషన్ లను, తపాలాఫీసులను మరమ్మతు చేయడ మిప్పటిలో జరుగదని ప్రధాని ప్రకటించడము కేవలము కవ్వింపు చర్యమాత్రమే కాగలదు. పశ్చిమబెంగాల్‌లో ఎన్నో ఆలజడులలో రైల్వే ఆస్తి నష్టము జరిగినప్పుడు, హింది వ్యతిరేకోద్యమమునందు తమిళనాడులో రైల్వే ఆస్తి నష్టము జరిగినప్పుడు యిటువంటి ప్రకటన వెలువడలేదే? ఆంధ్రులంటే ప్రధాని కెందుకంత ఈర్ష్య? కాదుకాదు, అత్యధిక మెజారిటీతో కాంగ్రెసునే ప్రతిసారి గెలిపిస్తున్న ఆంధ్రప్రజలకు ప్రధాని కృతజ్ఞతా మిది. జై ఆంధ్ర!

ఉప్పలపడియం లక్ష్మీనారాయణ శాస్త్రి.
9—117 కుమ్మరివీధి
పుంగనూరు. చిత్తూరుజిల్లా.

"న్యాయం"

ఆర్యా! మీ(మా)దినపత్రిక తేది 1.1.1973 నాటి సంచికలో మిత్రుడు శ్రీ ఎస్. రావు చిత్తూరు జిల్లా నుండి "అన్యాయం" పేరుతో వ్రాసిన లేఖ చూచాను. వారు చేసిన అన్యాయ అభియోగం కైపురైటింగ్ ఇన్‌స్టిట్యూట్ యజమానులపై కనుక నా బాధ్యతగా కొంత వారికి తెలియపరుస్తూ, ఏది న్యాయమో, ఏదన్యాయమో ఆలోచించ వలసిందిగా ఈ క్రింది సమాధానము తెల్పుచున్నాను:

శ్రీ రావుగారు తమ జిల్లాను మాత్రమే దృష్టిలో పెట్టుకొని లేఖ వ్రాసినట్లు కనిపిస్తున్నది. సైగా యూనివర్సిటి పరీక్షా శుల్కంతో, వాటి పరీక్షా లేఖన సమయంలో, కైపురైటింగ్ పరీక్షలను పోల్చి, దానితో పోలిస్తే యిది ఘోరమైన అన్యాయం అంటూ అభియోగించారు. కేవలం ధనార్జనోద్దేశ్యమే ఇన్స్టిట్యూట్ యజమానులది అంటూ మా మనసులను రొప్పించారు. ధనార్జనాపేక్ష మాత్రమే మాదయితే అనేకమైన ఆఫీసులకి ఉపయోగపడే కైపిస్టులని క్రైపవ్ చేసి పంపిన శ్రమ యెవరి దవుతుంది? ఎంతోమందిని కైపురైటింగ్ ఇన్‌స్టిట్యూట్ వోనర్లుగా, అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్లుగా తయారయేలా చేయగల్గిన కృషి యెవరిదవుతుంది? దీన్ని గురించి ఒక్క ముక్కా రాయలేదే రావుగారు!

అదటుంచి, యూనివర్సిటీ పరీక్షలూ, ఫీజులూ పోలికకు తెచ్చారు రావు గారు. అందులో శ్రమంటూ యెవరికీ అగుపించటం లేదు కదా? అయినా యూనివర్సిటీలు విధించే ఎగ్జామినేషన్ ఫీజులూ, మైగ్రేషన్, రిజిస్ట్రేషన్ ఫీజులూ భరించ లేకుండా ఉన్నాం బాబో! అనే వారి గోడు కూడా వినిపించనట్లుంది శ్రీ రావుగార్కి. అంతేకాదు, గ్రూపులకి, మూడుగంటలు వ్రాసే ప్రశ్నాపత్రాలకి కలిసి యే యాభయ్యో (50) వసూలు చేస్తుంటే.. అన్నారు. కాని, యేటికటో ఆరో పేపరు వ్రాయాల్సి వచ్చినా యూనివర్సిటీ ఎనిమిది మొదలు పది రూపాయల దాకా వసూలు చేస్తుంది, అది భారం అనుపించటం లేదా? ఘోరం కాదా? ఇదేదీ గ్రహించినట్లు లేదు రావుగారు.

ఇంకో విషయం, లోయర్ పరీక్షలకి, షిర్ట్‌హాండ్‌కి, హయ్యర్ గ్రేడ్‌నకు కూడా రు. 8 వంతున ప్రాక్టీసు ఫీజు, పరీక్షలకి రు. 40, రు. 50 లుగా మిషన్ కంపెయన్సు అండ్ కంపెనియన్సుకై వసూలు చేస్తున్నారన్న అభియోగమే అన్యాయమైంది అంటూన్నాను నేను. లోగడ రు. 900 లకో, వెయ్యికో వస్తుండిన కైపురైటర్ నేడు, మించిది కావాలంటే రు. 1600 లకో, లేక 1800 లకో రావటం లేదన్న సంగతి రావుగారు గ్రహించాల్సి. మరియూ రిబ్బను స్టేషనరీల ధర ఆకాశం అంటుకొంటూంది. అంతేకాదు. ప్రతి ప్రొఫెషనల్ యిచ్చే నెలవారి ఫీజంతా అట్టే మాకు ఆదాయంగా మిలుగుతుందనటం శుద్ధ అవివేకమే అవుతుంది. ఒక్కమాటలేదైనా మిషన్ పార్టీకి విద్యార్థి చెడగొడితే అతనిచ్చే నెలవారి ఫీజుకు నాల్గంతలు దానిపై స్పెండ్‌చేయాలి వచ్చే సంఘటనలు సంభవిస్తుంటాయి. విద్యార్థుల నెలవారి ఫీజులో సగం, ఒక్కోమారంతకూ మించి మెషిన్ రిబ్బన్లకీ, పుస్తకములకు మరి రిపేర్లకీ అయిపోతుందన్న సత్యం గ్రహించివుంటే శ్రీరావుగారి అభియోగం చేసి వుండరు. ఇకపోతే, పరీక్షల ఫీజుల సంగతీ అంతేనని మనవి చేస్తున్నాను. విద్యార్థి యిచ్చే ఫీజు, గవర్నమెంటువారికి పోవలసింది పోగా మిగిలినదంతా మాకే మిగులుతోంది, అదే అన్యాయం అని అనుకోటం కూడా పొరబాటేనని తెల్పుతున్నాను. ఎందుకంటే, పరీక్షలకు విద్యార్థులను పంపటమువరకే మా బాధ్యత అని వూరుకునేందుకు వీలులేని అనర్థసంఘటనలు మాకెదురవుతూంటాయి. ఫీజులు చెల్లించిన తరువాత కూడా విద్యార్థుల పేర్లు రిజిస్టరయి, అడ్మిషన్ లిస్ట్‌లోనూరాని సంఘటన లెన్నో ప్రతి సంవత్సరము జరుగుతూనే ఉన్నాయి. ఇక పరీక్ష యేవారం రోజులో ఉండనగా, అడ్మిషన్ లిస్ట్‌లో పేరురాలేదని ఖంగారు పడిపోయి విద్యార్థులను సంతృప్తి పరచేందుకు యజమాని పడే బాధల్ని ఒకమారు గుర్తుకు తెచ్చుకోవాలని శ్రీ రావుగారికి గుర్తు చేస్తున్నాను. వెంటనే హైదరాబాదుకు (టంకాల్) మీద (టంకాల్), వాటికి సమాధానం రాకపోతే హుటాహుటిని హైదరాబాదు ప్రయాణము, అక్కడ తంటాలు, విద్యార్థి పేరు లిస్టులోకెక్కే ప్రయత్నంలో విజయం సాధించేందుకు పడే ప్రయాసలు ఆ ఖర్చులెవరు భరిస్తారు? విద్యార్థుల నుండి వసూలు చేసిన ఆ ఫీజు మొత్తాలు ఎవరివి? ఇన్ని ఖర్చులు ఎవరు భరిస్తారు? విద్యార్థుల నుండి వసూలు చేసిన ఆ ఫీజు మొత్తాలు అంతా మా సొంతమని అనుకోవటం అన్యాయమా

100 మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తికి సహాయం: ఢిల్లీకి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 18: రాష్ట్రంలో విద్యుత్ కేంద్రాలు అదనంగా 100 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయటానికివీలుగా వెంటనే ఆర్థిక సహాయం చేయాలని, మున్నెన్నడూ లేనంత తీవ్రంగా విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని గట్టిగా కోరింది.

77 కోట్ల రూపాయల తీగువసీలేరు ప్రాజెక్టుకు మరో 40 కోట్లు అవసరం. ఈ నిధులు అందుబాటులోకి వస్తే ఒక సంవత్సరం లోగా యీ ప్రాజెక్టు పూర్తి అవుతుంది.

దేశంలో జనాభా ప్రాతిపదికగా ఆంధ్రప్రదేశ్ అయిదవ పెద్ద రాష్ట్రమే అయినప్పటికీ, విద్యుత్ సరఫరా విషయంలో అతితక్కువ స్థాయికల రెండు రాష్ట్రాల్లో ఇది ఒకటిగా వుంది.

ఈ సంవత్సరం దుర్భిక్ష తదితర కారణాల వల్ల రాష్ట్రంలో మొత్తం 400 మెగావాట్ల విద్యుత్ కొరత వున్నది.

అయిదవ ప్రణాళికాంతానికి రాష్ట్రానికి సుమారు 2300 మెగావాట్ల విద్యుత్ అవసరం అని అంచనావేశారు. ఈ శక్తి సమీపించాలంటే మరో 220 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలి.

అయిదవ ప్రణాళిక కాలంలో దిగువ సీలేరు, నాగార్జునసాగర్, శ్రీశైలప్రాజెక్టులు పూర్తి కావటానికి 80 కోట్ల రూపాయలు అవసరమవుతాయి. కొత్త పథకాలైన విజయవాడ థర్మల్ కేంద్రం, కొత్తగూడెం విస్తరణ, ఎగువ సీలేరు విస్తరణ, మరికొన్ని థర్మల్ కేంద్రాలను చేపట్టి పూర్తి చేయటానికి 140 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి.

అయిదవ ప్రణాళికలో కనీసం పై ప్రాజెక్టులైనా చేపట్టి పూర్తి చేయకపోతే ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ కొరత యింకా తీవ్రతరమై ఆరవ ప్రణాళికాంతంవరకు కొనసాగుతుంది.

విజయవాడ కేంద్రం పని

విజయవాడ థర్మల్ కేంద్రం మణుగూరులో కేంద్రం పై పత్రికి లేవాలని కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 200 మెగావాట్ల థర్మల్ కేంద్రం పనిప్రారంభించాలని కూడా రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

మంగళగిరిలో ఎన్.జి.వోల సమ్మె

మంగళగిరి, మార్చి 18: మంగళగిరిలో ఎన్.జి.ఒ.ల సమ్మె శతదినోత్సవ సందర్భంగా మొన్న సాయంత్రం ఎన్.జి.ఒ.ల హోమ్ స్థండి, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం వినాదాలతోను, ఎన్.జి.ఒ.ల నాయకుడు శ్రీ బి. బి. రామకృష్ణారావు బర్త్‌డే రద్దు చేయాలని వినాదాలతో పట్టణ వీధులలో పూరేగింపు జరిపారు. పూరేగింపు అనంతరం ఎన్.జి.ఒ.హోమ్‌లో జరిగినసభలో కేంద్ర కార్యచరణ సంఘం సభ్యులు శ్రీ బషీర్ అహమ్మద్, ఎన్.జి.ఒ.ల సంఘం కార్యదర్శి శ్రీ రాజారావు, ఎన్.జి.ఒ.ల కార్యచరణ సమితి సభ్యుడు శ్రీ సయ్యద్ మహబూబ్, తదితరులు మారుతోజులు సమ్మె చేసిన ఎన్.జి.ఒ.ల దృఢవిశ్వాసమునకు అభినందనలు తెలియచేశారు.

ఎన్.జి.ఒ.లు ఎన్ని ఇబ్బందులకు లోనైనా ప్రత్యేక ఆంధ్ర విషయములోవారు చూపిన పట్టుదల, వారు సంతోషముగా పూరేగింపు సమ్మె శతదినోత్సవం జరుపుకున్నారంటే వారికి ఉన్న ఆత్మ నిగ్రహమే ఉద్యమ సాధనకు ఆధారమని శ్రీ రాజారావు ఉద్బోధించారు.

నిన్న ఉదయం ఎన్.జి.ఒ.ల సంఘం సమావేశమై ఎన్.జి.ఒ.ల అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణఅధ్యక్షతన జరుపబడినసభలో ప్రత్యేక ఆంధ్ర సిద్ధించేవరకు సమ్మె కొనసాగించాలని తీర్మానించారు. గుంటూరులో జరిగిన సమైక్యవాదుల దవుర్జన్య చర్యలను, సి.ఆర్.పి. వారిఅమానుష చర్యలను ఖండిస్తూ తీర్మానించారు. ఈ సందర్భంలో అసువులు బాసిన వారికి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబాలకు సానుభూతి చూపిస్తూ తీర్మానించారు.

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం నియామకం: వినోబా వ్యతిరేకత

వర్ధాగంజ్, మార్చి 18: రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు మరో సంఘాన్ని నియమించాలన్న ప్రతిపాదనలకు తాను సుముఖంగాలేనని భూదానోద్యమ నాయకుడు ఆచార్య వినోబా భావే అన్నారు.

మరో సంఘం నియామకంవల్ల ప్రయోజనంలేదని, ప్రాంతీయతత్వాన్ని ప్రోత్సహించే బదులు జాతీయతత్వాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు.

సి. పి. ఐ. వ్యతిరేకత

జైపూరు, మార్చి 18: ఆంధ్రప్రదేశ్ విభజనను, రెండవ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సంఘం నియామక ప్రతిపాదనను తమ పార్టీ వ్యతిరేకిస్తున్నాయని పార్లమెంటు సభ్యుడు, సి. పి. ఐ. నాయకుడు శ్రీ జడ్. ఎ. అహ్మద్ నిన్న ఇచ్చట అన్నారు.

భారత ప్రధానికి భుట్టో ఆహ్వానం

ఇస్లామాబాద్, మార్చి 18: పాకిస్తాన్‌ను సందర్శించవలసిందిగా భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి అధ్యక్షుడు భుట్టో ఫిబ్రవరి 2 న ఆహ్వానం పంపించారని ఇంతవరకు జవాబు రాలేదని అధికార వర్గాల వారు నిన్న ఇక్కడ చెప్పారు.

—:o—

మచిలీపట్టణంలో పికెటింగ్

మచిలీపట్టం, మార్చి 18: నిన్న ఉదయం, ఇక్కడ, విద్యార్థి సంయుక్త కార్యచరణ కమిటీ, ఆంధ్రసేన కాకాని బ్రిగేడ్, ఆంధ్ర ప్రజా పరిషత్, మహిళలకు చెందిన సుమారు 300 మంది ప్రత్యేక ఆంధ్ర ఆందోళనకారులు పికెటింగ్ జరిపారు. ఈ పికెటింగు, బ్యాంకులు పోస్టాఫీసులు, పోస్టులు సూపరింటెండెంటు ఆఫీసు, జిల్లా వ్యవసాయ శాఖ ఆఫీసు, ప్రభుత్వ జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి ముందు జరిగింది. ఆసుపత్రి మినహా మిగతా అన్ని ఆఫీసులను మూయించి వేశారు.

శాసన సభ్యులు, లోక్‌సభ సభ్యులూ తక్షణం రాజీనామా చేయాలనీ, అవనిగడ్డలో సి. ఆర్. పి., సమైక్యవాదులు జరిపిన అత్యాచారాలు గర్హనీయమని పేర్కొంటూ, ఆంధ్ర ప్రజా పరిషత్ మహిళా విభాగంవారు ఇక్కడ గురువారంనాడు సమావేశమై తీర్మానం ఆమోదించారు. సోమవారంనాడు ఆర్. టి. సి. బస్సులనుకదలనీయకుండా పికెటింగు చేయటానికి హెచ్చుసంఖ్యలో మహిళలను సహకరించుటకు సమావేశంలో నిర్ణయించారు.

మృతవీరులకు జోహారులర్పించారు. శ్రీమతి టి. సరోజినీదేవి అధ్యక్షత వహించారు.

శాసన సభ్యత్వాలకు రాజీనామా

శ్రీ ఎం. వి. ఎస్. బ్రహ్మానందం విజ్ఞప్తి

గుడివాడ, మార్చి 18: గుడివాడ పుర పాలక సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ ఎం. వి. ఎస్. బ్రహ్మానందం ఒక ప్రకటనచేస్తూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంకోసం అన్నిపార్టీల శాసన సభ్యులు శాసన సభ్యత్వాలకురాజీనామా ఇచ్చి ఏకసూత్ర ప్రణాళికతోనైనా ఆంధ్ర పార్టీ లేక ప్రత్యేకాంధ్ర పార్టీ పేరుతో ఒకపార్టీగా ఏర్పడాలని విజ్ఞప్తి చేశారు. పక్షం రోజులలో ఆంధ్రుల కోర్కెలను కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించనట్లయితే శాసన సభ్యత్వాలకు రాజీనామా ఇవ్వాలని ఆయన కోరారు.

తిరుపతిలో జరిగే సమావేశం తీసుకొనే నిర్ణయాలకోసం ప్రజలు నిరాశా నిస్పృహలతో కూడిన ఆవేదనతో ఎదురు చూస్తున్నారని, శాసన సభ్యులు ప్రజల ఒత్తిడి వల్ల ప్రత్యేకరాష్ట్రం కోరుతున్నారనే వాదానికి అవకాశం లేకుండా సమావేశంలో పాల్గొనే వారు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సమైక్యవాదుల సభ దృష్ట్యా వేర్పాటు నాయకుల అరెస్టు

ఏలూరు, మార్చి 18: నేడు ఏలూరులో జరుగనున్న సమైక్యవాదుల సభ దృష్ట్యా నేడు పట్టణంలో విద్యార్థి నాయకులు, ఆంధ్ర సేన నాయకులతో సహా ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు.

పట్టణంలో 30 వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు అమలులో వున్నాయి. పోలీసులు ఇంకా అరెస్టులు సాగిస్తునేవున్నారు. (స్వ.వి.)

కారు ప్రమాదంలో కేంద్రమంత్రి కుటుంబ సభ్యులకు గాయాలు

లక్నో, మార్చి 18: కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ బహుగుణ భార్య, ఆయన కుమారుడు, కుమార్తె నిన్న వెగుహ సమీపంలో కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు.

సమైక్యవాదుల సభ దృష్ట్యా వేర్పాటు నాయకుల అరెస్టు

ఏలూరు, మార్చి 18: నేడు ఏలూరులో జరుగనున్న సమైక్యవాదుల సభ దృష్ట్యా నేడు పట్టణంలో విద్యార్థి నాయకులు, ఆంధ్ర సేన నాయకులతో సహా ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు.

పట్టణంలో 30 వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు అమలులో వున్నాయి. పోలీసులు ఇంకా అరెస్టులు సాగిస్తునేవున్నారు. (స్వ.వి.)

కారు ప్రమాదంలో కేంద్రమంత్రి కుటుంబ సభ్యులకు గాయాలు

లక్నో, మార్చి 18: కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ బహుగుణ భార్య, ఆయన కుమారుడు, కుమార్తె నిన్న వెగుహ సమీపంలో కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు.

అడిషనల్ ఎస్. పి. పై కేసు: 31కి వాయిదా

విజయవాడ, మార్చి 18: కృష్ణాజిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సుకుమార్‌పై దవుర్జన్యం ఆరోపిస్తూ హైకోర్టు అడ్వకేటు శ్రీ ఎ. వి. కోటేశ్వరరావు దాఖలు చేసిన క్రిమినల్ కేసుపై యీ నెలాఖరుకు వివరణ వాయిదా వేయబడ్డది.

మూడవ అదనపు ప్రథమ తరగతి మేజిస్ట్రేట్ ఎదుట నిన్న ఫిర్యాదీ ఎ. వి. కోటేశ్వరరావు నిందితుడు శ్రీ సుకుమార్ హాజరైనారు. అడిషనల్ ఎస్. పి. తాను ప్రభుత్వ ఉద్యోగి (ఐ. పి. ఎస్.) గనుక తమపై కేసుకు ప్రభుత్వ మంజూరు అవసరమని 132, 197 సి. ఆర్. పి. సి క్రింద పిటిషన్ దాఖలు చేశారు. ఫిర్యాదీ తరపున శ్రీ కర్ణాటి రామమోహనరావు నిందితుని తరపున జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ క్రింది కోర్టుకు వచ్చి వాదించటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. వీటిపై వివరణ 31 వ తేదీకి వాయిదా వేశారు.



కొయ్యలగూడెంలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోరుతూ లభ్యదరు సోమవారితివారు జరిపిన ఊరేగింపు

శ్రీ వాజిపాయ్ విజ్ఞప్తి:

ఆవ్రో నిర్మాణంపై దర్యాప్తునకు ఉన్నత స్థాయి సంఘం

న్యూఢిల్లీ, మార్చి 18: విమానాస్పదంగా తయారయిన ఆవ్రోవిమానం నిర్మాణం, నిర్వహణ మొదలయినవాటి గురించి దర్యాప్తు జరుపడానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని జన సంఘం నాయకుడు శ్రీ అటల్‌బిహారివాజిపాయ్ నిన్నిక్కడ కోరారు.

ఈ దర్యాప్తు జరిగేలోగా విమానం మోసే బరువును తగ్గించాలని, ఏ పరిస్థితులలో కూడా బరువు 40 వేం పౌనులకు మించరాదని ఆయన సూచించారు.

—:o:—

అడిషనల్ ఎస్. పి. పై కేసు: 31కి వాయిదా

విజయవాడ, మార్చి 18: కృష్ణాజిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సుకుమార్‌పై దవుర్జన్యం ఆరోపిస్తూ హైకోర్టు అడ్వకేటు శ్రీ ఎ. వి. కోటేశ్వరరావు దాఖలు చేసిన క్రిమినల్ కేసుపై యీ నెలాఖరుకు వివరణ వాయిదా వేయబడ్డది.

మూడవ అదనపు ప్రథమ తరగతి మేజిస్ట్రేట్ ఎదుట నిన్న ఫిర్యాదీ ఎ. వి. కోటేశ్వరరావు నిందితుడు శ్రీ సుకుమార్ హాజరైనారు. అడిషనల్ ఎస్. పి. తాను ప్రభుత్వ ఉద్యోగి (ఐ. పి. ఎస్.) గనుక తమపై కేసుకు ప్రభుత్వ మంజూరు అవసరమని 132, 197 సి. ఆర్. పి. సి క్రింద పిటిషన్ దాఖలు చేశారు. ఫిర్యాదీ తరపున శ్రీ కర్ణాటి రామమోహనరావు నిందితుని తరపున జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ క్రింది కోర్టుకు వచ్చి వాదించటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. వీటిపై వివరణ 31 వ తేదీకి వాయిదా వేశారు.

తెనాలిలో ఎన్. జి. వోల సమ్మె శతదినోత్సవం

తెనాలి, మార్చి 18: ఎన్. జి. ఒ. ల సమ్మె శతదినోత్సవాలను మొన్న ఇక్కడ జరుపుకున్నారు. మొన్న ఉదయం 8 గంటలకు సంఘాధ్యక్షుడు శ్రీ వై. కృష్ణమూర్తి ఎన్. జి. ఒ.ల జండా ఎగురవేశారు. జై ఆంధ్ర పతాకాన్ని శ్రీ ఈశ్వరబాయ్ ఎగురవేశారు.

తెనాలి పురవీధులగుండా వుద్యోగుల పూరేగింపు జరిగింది. ఆ తరువాత శ్రీ వై. కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో శ్రీయుతులు ఎం. శ్రీరాములు, ఎం. పేరయ్య, బి. గోపాలకృష్ణ, మహేంద్రనాథ్, ఎ. శేఖరరావు, ఎస్. ఆర్. కె. మూర్తి, వరదరాజు ప్రసంగించారు.

సంయుక్త కార్యాచరణ సంఘం నిర్ణయం వచ్చేవరకు సమ్మె కొనసాగించాలని నిర్ణయించారు. (స్వ.వి.)

విద్యార్థులకు చిలకలూరిపేట సంఘం విజ్ఞప్తి

చిలకలూరిపేట, మార్చి 18: విద్యార్థులు విద్యాసంస్థలకు హాజరై రిలేనిరాహార దీక్షలు కొనసాగిస్తూ వారానికి ఒక రోజు ప్రభుత్వ కార్యాలయాలను పికెటింగ్ చేసే పనిని స్థంభింపచేస్తూ ప్రత్యేకాంధ్ర ఉద్యమాన్ని కొనసాగించాలని చిలకలూరిపేట ప్రాంతీయ విద్యార్థి సంఘం వారు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇలా చేసినట్లయితే విద్యాసంవత్సరాన్ని పాడుచేసుకోకుండానే వుద్యమాన్ని కొనసాగించటానికి వీలవుతుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులు తరగతులకు హాజరు కావాలని విద్యార్థి నాయకులు పిలుపు యివ్వాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు. (స్వ.వి.)

—:o:—

శ్రీ తెన్నేటిచే దుర్గాపూజ

ప్రత్యేక రాష్ట్ర సిద్ధికోసం

విజయవాడ, మార్చి 18: ఆంధ్ర రాష్ట్రోద్యమ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నిన్న శ్రీ వసల సూర్యచంద్రరావుగారితో కలసి శ్రీ కనకదుర్గాలయమును సందర్శించినప్పుడు ట్రస్టీ శ్రీ మల్లెల శ్రీరామమూర్తి కార్యనిర్వహణాధికారి శ్రీ నరసింహారావు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతమిచ్చారు. శ్రీ విశ్వనాథం సత్యరాంధ్ర సిద్ధికి శ్రీ దుర్గకు పూజలు చేయించి ప్రసాదం స్వీకరించారు.

—:o:—

గుంటూరులో 28 న న్యాయవాదుల సభ

విజయవాడ, మార్చి 18: ఆంధ్రప్రదేశంలోని న్యాయవాదుల మహాసభ యీనెల 28 న గుంటూరులో జరుగుతుంది. న్యాయవాదుల కార్యాచరణ సమితి కూడా యీ నెల 27 న గుంటూరులో సమావేశమవుతుంది. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో భావి కార్యక్రమం గురించి కార్యాచరణ సమితి చర్చిస్తుంది. శ్రీ నడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావు అధ్యక్షతన 25 మందితో అధ్యాన సంఘం ఏర్పాటైనట్లు శ్రీ ఎం. వి. రామమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు.

—:o:—

వైద్య విద్యార్థుల సమావేశం

20 న విజయవాడలో

విజయవాడ, మార్చి 18: ఈ నెల 20వ తేదీన విజయవాడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో జరుగనున్న సర్వసభ్య సమావేశమునకు వైద్య విద్యార్థులందరు హాజరు సమ్మె కొనసాగింపు విషయముపై తమ తమ వ్యక్తిగత అభిప్రాయములు తెలియ జేయాలని ఆంధ్ర వైద్య విద్యార్థుల కార్యాచరణ సంఘం తరపున శ్రీ జి. వెంకటరత్నం విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రయిమరీ పాఠశాలల పిల్లలకు వైద్య సదుపాయాలు

—శ్రీ సరీన్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18: సికింద్రాబాద్, హైదరాబాద్ నగరాలలోను, తిరుపతి, విశాఖపట్నం మునిసిపల్ ప్రాంతాలలోను ప్రయిమరీ పాటశాలల పిల్లలకు వైద్యపరీక్ష చేసే పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసిందని గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ నేడు పత్రికల వారితో చెప్పారు.

ఈ పథకం అన్ని ప్రయిమరీ పాటశాలలలోని ఒకటి నుంచి నాల్గవ తరగతి పిల్లల వరకు వర్తింప జేయబడుతుందని, ప్రతి విద్యార్థి కోసం ఒక వైద్య పరీక్షకార్డు వుంటుందని, అవసరమైన వారికి చికిత్స చేయబడుతుందని సరీన్ వివరించారు.

వైద్యులు హెచ్చుసంఖ్యలోనే వున్నందున జంటనగరాలలో ఈ పథకం వెంటనే ప్రారంభించబడుతుంది.

వైద్యుల బృందం పిల్లలకు నిర్ణీత పద్ధతి ప్రకారం వైద్య పరీక్ష చేస్తుంది. ప్రత్యేక చికిత్స అవసరమైనవున్న పిల్లలను సిరోఫర్ ఆసుపత్రికి పంపుతారు.

తిరుపతి, విశాఖపట్నాలలో కూడా ఇలాంటి ఏర్పాట్లు జరుగుతాయి. నిపుణులుగల వైద్య కళాశాలలువున్నందున ఈ రెండు పట్టణాలు ఎన్నికచేయబడినవి.

ఈ పథకాన్ని రాష్ట్రమంతటికీ క్రమంగా విస్తరించ చేయాలని ప్రభుత్వం సంకల్పించింది.

తెలంగాణా ప్రాంతంలో కొండజాతివారి పిల్లలకు ప్రయిమరీ విద్యా కార్యక్రమాన్ని మెరుగు పరచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ సరీన్ ప్రకటించారు.

గిరిజన సంక్షేమశాఖ నిర్వహిస్తున్న 163 ప్రయిమరీ పాటశాలలను ఆశ్రమ పద్ధతిలో రెసిడెన్షియల్ పాటశాలలుగా మార్పు చేయడమే గాక, వీటికి వైద్య కేంద్రాలతో ఆ 163 పాటశాలలు 54 పాటశాలలుగా పునర్వర్గీకరించబడతాయని, విద్యార్థులకు భోజన వసతి సౌకర్యాలు ప్రభుత్వ ఖర్చుతో కలిగించబడతాయని సరీన్ తెలిపారు.

వెంటనే ప్రాథమిక నిర్వాటాలు చేయబడుతున్నవని, కొత్త పాటశాలలు ఈ యేడాది చివరలో ప్రారంభించ బడతాయని ఆయన పేర్కొన్నారు.

గిరిజన ప్రాంతాలలో ఆశ్రమ పాటశాలలు జయప్రదంగా నడుస్తున్నట్లు గుర్తించబడిందని ఆయన అన్నారు.

దక్షిణభారత హిందీ ప్రచారసభ పరీక్షలు

హైదరాబాద్, మార్చి 18: దక్షిణ భారతహిందీప్రచార సభ (మద్రాసు) వారు నిర్వహించే ప్రాథమిక, మధ్యమ, రాష్ట్ర భాష పరీక్షలు, ఏప్రిలు 1వ తేదీన నిరాటంకంగా జరుగుతాయని పరీక్షా కార్యదర్శి నిన్న ఒక ప్రకటనలో తెలియ జేశారు. అనివార్యకారణములవల్ల గతమాసములో, రెండుసార్లు యీ పరీక్షలు వాయిదా వేయవలసి వచ్చింది.

ప్రవేశిక పరీక్ష మార్చి 31న, విశారద పూర్వార్థ, ఉత్తరార్థ, ప్రవీణ పరీక్షలు ఏప్రిల్ 1, 2, 3 తేదీల్లో జరుగుతాయి.

పేలుడు ద్రవ్యాలపై ఆంక్షలు రద్దు

విజయవాడ, మార్చి 18: పొటాషియం క్లోరేట్, సల్ఫర్‌క్లోరేట్ అనే టపాకాయలలో ఉపయోగించే రసాయన ద్రవ్యాల పై ఆంక్షలు ఎత్తి వేశారు. ఫిబ్రవరి మొదటి వారంలో లైసెన్సు వున్న వారినుంచి కూడా వీటిని స్వాధీనం చేసుకున్న జిల్లా అధికారులు నిన్న నుంచి వాటిని తిరిగి యిచ్చివేస్తామని ప్రకటించారు.

లైసెన్సు గల వారు తమ వద్ద స్వాధీనం చేసుకున్న సరకులను సదరు అధికారులవద్ద తిరిగి పొందవచ్చును.

INDIANOIL

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లి.

(మార్కెటింగ్ డివిజన్)

150–A, మౌంటు రోడ్, మద్రాసు–2.

తాడేపల్లి డిపో ఎక్స్‌టెన్షన్ వద్ద హోలీక్రాస్ కాలేజీ పక్కన

టెండరు నోటీసు

మా టెండరు నోటీసు నెం: OP:UB:35:HC:(13) తేది 22.1.73—పర్చేజు చేయబడు పిపాయిల్ రు. 500 గలది, యీ ప్రకటనద్వారా తేది 26—3—73 వరకు పాడిగింపబడ్డ పిపాయిల్ టెండరు నెంబర్ మరియు దాఖలుకు ఆఖరుతేది కవరుపై వ్రాసినట్టి టెండర్లు పైన్నుకు వుండు తేది 26—3—1973 సా. 2—30 గంటలవరకు అందుకొనబడి, సదరు టెండర్లు అదే దినమున హోల్డర్లయిన్న టెండర్ల యెదుట సా. 3 గంటలకు తెరువబడును.

పెట్టు ఒకటికి రు. 5 (తిరుగు జమనాదు) చొప్పున లొకంగా లేక మనియార్డరుగా తేది 19 మార్చి 1973 నుండి 24 మార్చి 1973 వరకు పనివేళలలో చెల్లించి, టెండరు ఫారములను ఈ క్రింది అడ్రసునుండి పొందవచ్చును. సీనియర్ డిపో మానేజరు టెండర్లు,

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్

జి. టి. రోడ్, కాడేపల్లి, గుంటూరు జిల్లా.

ఏ టెండర్లైనా ఆలస్యంగా వచ్చినా, లేక టెండరు దాఖలుమెంటులో విధింపబడిన షరతులు, నిబంధనలను అనుగుణంగా లేకున్నా, లేక కోరబడిన ఎర్నెస్టు డిపాజిట్టు సొమ్ముతో పంపబడ్డా, విరాకరింపబడును. విల్వవున్న బిల్లులను ఈ ఎర్నెస్టు సొమ్మునకు సర్దుకోవలసినదిగా కోరు అభ్యర్థనలు అంగీకరింపబడవు. అక్కడ టెండరును అంగీకరించవలెనను బాధ్యతను ఈ కార్పొరేషన్ వహించదు మరియు ఏ కారణమువలనగాని నివిధంగాకూడా తెలుపకనే, యే టెండరునైనా లేక అన్ని టెండర్లనైనా త్రోసివేసే హక్కును లేక కార్పొరేషన్‌కు తోచిన విధంగా టెండర్లతో సంప్రదించు హక్కును రిజర్వు చేసికొనబడియున్నది. బ్రాంచి అవరేషన్స్ మేనేజరు.

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ విజ్ఞప్తి

శాసనసభను రద్దుచేసి వెంటనే ఎన్నికలు జరపాలి

విజయవాడ, మార్చి 18: ఆంధ్రప్రదేశ్ శాసన సభను రద్దుచేసి వెంటనే ఎన్నికలు జరిపించాలని ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

స్వతంత్ర పార్టీ కార్యవర్గం గుంటూరులో శ్రీ జె. చంద్రమవులి గృహంలో శ్రీ సంకర సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం జరిపింది. సమావేశంలో శ్రీయుతులు లచ్చన్న, చంద్రమవులి, రత్నసభాపతి, వెంకటేశ్వర రెడ్డి, ఎన్. వీరాచారి, దేశదత్త, ఎం. శ్రీరామ చంద్రమూర్తి, సి. జగన్నాథం, జి. గోవిందరావు సామశేఖరరావు, షేక్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో సమైక్యవాదుల దాడివలన ప్రాణాలు కోల్పోయిన శ్రీ కె. సత్యనారాయణ రాజుకు సమావేశం శ్రద్ధాంజలి ఘటించింది.

తెనాలి, గుంటూరు, అవనిగడ్డ, ఉరవకొండ, తదితర ప్రాంతాలలో సమైక్యతావాదులు సి.ఆర్.పి. సహాయంతో చేసిన దహన కాండ, లూటీలు, హత్యలను యీ సమావేశం తీవ్రంగా గర్హించింది. గుంటూరు జిల్లా పోలీసు సూపరింటెండెంటు వైఖరిని కార్యవర్గం నిరసించింది.

శాసనసభకు రాజీనామా సమర్పించాలని కేంద్రకార్యాచరణ సమితి చేసిన విజ్ఞప్తిని సమావేశం బలపరిచింది. శ్రీ రత్నసభాపతి పంపిన రాజీనామా లేఖను తగు సమయంలో శాసన సభాపతికి పంపటానికి పార్టీ అధ్యక్షునికి కార్యవర్గం అధికారం యిచ్చింది.

ప్రత్యేకాంధ్రకావాలని అత్యధిక సంఖ్యాకులు కోరుతున్నప్పటికీ, యీ సమస్యకు పరిష్కారం కనుగొనకుండా చర్చలపేరుతో తాత్సారం చేస్తున్న ప్రధాని వైఖరిని సమావేశం తీవ్రంగా విమర్శించింది.

—:o:—

పెడనభూమి తనఖా బ్యాంకి మహాసివేత

బందరు, మార్చి 18: నిన్న ఇక్కడ ఆంధ్రాసే స సభ్యులు పెడనగ్రామం వెళ్ళి పనిచేస్తున్న భూమి తనఖా బ్యాంకును మూయించివేసి ఆ సిబ్బందితో సహా నినాదాలు చేసుకుంటూ, వీధుల్లో ప్రత్యేకాంధ్ర కోరుతూ ప్రదర్శనలు చేశారు. జిల్లా ఆంధ్ర సేన అధ్యక్షులు శ్రీ సంకర మురళీధర్, భావిరెడ్డి మార్కండెయులు ఆందోళన కారులకు నాయకత్వం వహించారు. (స్వ.వి.)

—:o:—

21 న బంటుమిల్లి బ్లాకు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

బందరు, మార్చి 13: ఆంధ్రరాష్ట్ర సాధనకు భావికార్యక్రమాన్ని నిర్ణయించడానికి బంటుమిల్లి బ్లాకు కాంగ్రెసు కార్యకర్తల సమావేశం ఈ నెల 21న శాసన సభ్యులు శ్రీ పిన్నింటి పమిడేశ్వరరావు అధ్యక్షతన జరుగుతుందని, కన్వీనర్ శ్రీ సల్లబోతు కోటిసూర్యప్రకాశరావు ప్రకటిస్తున్నారు.

ఉద్యమం తీవ్రతరం చేయాలి: ప్రజాపరిషత్ విజ్ఞప్తి

గుంటూరు, మార్చి 18: ఆంధ్ర ప్రజా పరిషత్తు రాష్ట్రకార్యవర్గపుఅత్యవసర సమావేశము నిన్న రాత్రి ఇక్కడ, సర్దార్ లచ్చన్న అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు జి. సి. కొండయ్య, జాగర్లమూడి చంద్రమవులి జూపూడి యజ్ఞనారాయణ, నాగినేని వెంకయ్య, యన్. వీరాచారి, యలమంచిలి ఇబాజి, చింతా ఆంజనేయులు, ఎన్. రామన్న, సిమ్మా జగన్నాథం, దాపులూరి సోమశేఖరరావు జాస్తి శివప్రసాదరావు, బి. రత్న సభాపతి తుమ్మలచౌదరి, గుంటూరు గోవిందరావు తూమాల బాలకోటేశ్వరరావు ప్రభృతులు హాజరయ్యారు. ఆంధ్ర ఉద్యమాన్ని ఉధృతం చేయాలని సమావేశం కోరింది.

రాష్ట్రంలో నేడున్న రాజకీయ స్థితిగతులను గూర్చి, ఉద్యమాన్ని గూర్చి 5 గంటలసేపు సుదీర్ఘ చర్చలఅనంతరం యీ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

1. ఇటీవల గుంటూరు, తెనాలి, అవనిగడ్డ, ఉరవకొండ, బాపట్ల మొదలగుచోట్ల సమైక్యతావాదులు, సి. ఆర్. పి. ఉన్నత పోలీసు అధికార్ల ఆసరాతో జరిగిన దవుర్జన్య చర్యలను యీ సమావేశం తీవ్రంగాగర్హిస్తూ, వారాదురాగతానికి బలైపోయిన గుంటూరు శ్రీ కె. సత్యనారాయణరాజు, కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతున్నది.

2. చర్చలకోసం అనువైన ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడం అవసరమని, వేలూరు వంక శ్రీయుతులు యార్లగడ్డ రాజగోపాలరావు వి. టి. యమ్. ప్రసాద్ తదితరులను అరెస్టు చేయడాన్ని యీ సమావేశం గర్హిస్తున్నది.

3. ఇక్కడ సమావేశమైన ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితివారు చేసిన తీర్మానాలను బలపరుస్తూ వాటి అనులుకు తోడ్పడవలసిందిగా ప్రజానీకాన్ని అభ్యర్థిస్తూయున్నది.

4. ఆంధ్ర ప్రజా పరిషత్తు జిల్లా, తాలూకా గ్రామ కమిటీలకు, కార్యకర్తలను ఉద్యమ ఉధృతికి తోడ్పడవలసిందిగా కోరుతూయున్నది.

———:o:———

మునిసిపల్ ఉపాధ్యాయుల సమ్మె విరమణ

విజయవాడ, మార్చి 19: ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఉపాధ్యాయ సంఘంవారు సమ్మెను విరమించారని, మునిసిపల్ ఉపాధ్యాయులు ఈ 14 నుంచి విధి నిర్వహణకు హాజరవుతున్నారని సంఘం ప్రధాన కార్యదర్శి శ

జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సమస్యలు

శ్రీ శరీన్‌కు శ్రీ కె. కోటేశ్వరరావు, శ్రీ భుజంగరావుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18 : రాష్ట్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థలలో పని చేయు దాదాపు 15 వందలకుపైగా ఉద్యోగులను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించుటకు, కత్తరన్ చట్టము తీసుకొనుటకు కోరుతూ ఆంధ్రమంత్రి, సభ్యులు శ్రీ కొల్లాపురి కోటేశ్వరరావు, శ్రీ పి. భుజంగరావు సభ్యులు సభ్యులు శ్రీ షరీన్‌ను కలిసి ఈనెల 9వ తేదీన విజ్ఞప్తి పత్రమును సమర్పించారు.

విజ్ఞప్తి పత్రములో జిల్లా గ్రంథాలయ సంస్థలు దాదాపు 20 సంవత్సరాల నిర్వహించబడుతున్నా ఆంధ్రలో ఉద్యోగులు మరి ఏనతులంను పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యువిటీ, వైద్య సౌకర్యములు పొందకపోగా నెలవారి జీతములు కూడా సరిగా పొందని దుస్థితిలో పున్నారనియూ, రెగ్యులరీకరణ సరిగా పథకాలు కాకపోవుటతో, పెక్కు జిల్లాలలో నెల తరబడి జీతాలు తక్కువ మరి అప్పుడాలు గురి అగుచున్నారనీ, దీనికి అంతటికీ, ప్రత్యేక పరిస్థితుల నూర్మమ జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగులను, ప్రభుత్వోద్యోగులుగా గుర్తించుటమేననియూ వారు పేర్కొన్నారు.

దాదాపు మాసాలుగా జీతాలుఅందని కడప జిల్లా గ్రంథాలయసంస్థకు, రెండుమాసాలుగా జీతాలు అందని అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థకు సత్వరం స్పెషల్ గ్రాంట్స్ మంజూరు చేయాలని వారు అభ్యర్థించారు.

శ్రీ శరీన్ విజ్ఞప్తి పత్రంలోని అన్ని అంశాలూ సానుభూతితో పరిశీలించి తగు చర్యలు తీసుకొంటామని చెప్పినట్లు తెలుస్తోంది. శ్రీ కోటేశ్వరరావు, శ్రీ భుజంగరావు విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. వి. రావు నూరిత్తిని కూడా కలుసుకొని, గ్రంథాలయ సంస్థ ఉద్యోగులసమస్యగురించి చర్చించారు.

ఏలూరులో అనంతపూరు ఆర్. ఎం. బ. శ్రీ ఎస్. ఆవులప్ప నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం

సింగరకొండ తిరుణాళ్ళు

ఆర్. టి. సి. వారి బస్సుల ఏర్పాటు

ఒంగోలు, మార్చి 18 : ఇక్కడకు 25 మైళ్ల దూరంలోగల సింగరకొండవద్ద ఆర్. టి. సి. ప్రత్యేక శిబిరంకు జిల్లా కలెక్టరు శ్రీ టి. రామచంద్ర ప్రసాద్ ప్రారంభోత్సవం జరిపారు. మేదరమెట్లలో మరొక శిబిరానికి పోలీసు సూపరింటెండెంటు శ్రీ సి. రామస్వామి ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ నరసింహస్వామి, శ్రీ ఆంజనేయ స్వామివారి ఉత్సవాలకు సింగరకొండకు నిన్నటి నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. దాదాపు రెండువందల బస్సులు నడుపుతారు.

బస్సులు కొంగరకొండకు ఒంగోలు, చీరాల, నర్సరావుపేట, చిలకలూరిపేట, గుంటూరు నుండి ఆర్. టి. సి. వారు నడుపుతారు. అలాగే లక్షల మంది యాత్రికులు రావడానికి ఏర్పాటులు చేస్తున్నారు. డివిజనల్ వెహికల్ కంట్రోలర్ శ్రీ జె. అయ్యన్న, ఒంగోలు డిపో మేనేజరు శ్రీ డి. భాస్కరరావులు ఏర్పాటు చేస్తున్నారు. (స్వ. వి.)

అల్లూరులో

సమైక్యవాదుల సభ

నందోలు, మార్చి 18 : అల్లూరులో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ గత నాలుగు మాసాలుగా ఆంధ్ర ప్రాంతంలో చరిత్రలో కనివిని ఎరుగనంతటి ఉద్యమం జరిగిందని అయితే కోట్లకొద్దీ ప్రజాద్రవ్యం నష్టమైందని శాసనసభ్యుడు శ్రీ కోన ప్రభాకరరావు పేర్కొన్నారు. ఉత్పత్తులు తగ్గాయని ఆ కారణంగా ధరలు పెరిగాయని అన్నారు.

ముల్కీ నిబంధనల వల్ల ఆంధ్రులకు ఎట్టి అవకాశం జరుగలేదన్నారు. పట్టభద్రుల నియోజకవర్గాల నుండి యిద్దరు ఆంధ్రులు ఎన్నికయినారని అన్నారు.

రాష్ట్ర విభజనజరిగితే ఏర్పడగల సమస్యలను ప్రస్తావించారు. సమైక్యరాష్ట్రం వల్ల గల ప్రయోజనాలను వివరించారు.

—:o:—

గన్నవరంలో పాటశాలలు ప్రారంభం

గన్నవరం, మార్చి 18 : స్థానిక బాలుర ఉన్నత పాటశాల,బాలికల ఉన్నతపాటశాలలలోని ఉపాధ్యాయు, ఉపాధ్యాయినులందరు నిన్న హాజరయారు.

కాని విద్యార్థులు మాత్రం పాటశాలల ధాయలకు గూడా రాలేదు. సోమవారం నాటికి విద్యార్థులు హాజరవుతారని కొందరు, విద్యార్థి కార్యాచరణ సమితి ఆదేశం వచ్చేవరకు హాజరు కారని మరికొందరు అనుకొంటున్నారు.

ఆంధ్రోద్యమానికి ప్రధాని వక్రభాష్యం

శ్రీ లచ్చన్న, శ్రీ సుంకర నిశిత విమర్శ

విజయవాడ, మార్చి 18 : ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ సుంకర సత్యనారాయణ నేడు ఈ కింది ప్రకటనచేశారు:

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మొన్న లోక్సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర విభజనకై ఆంధ్రప్రజలు సాగిస్తున్న మహత్తర మైన ప్రజా పోరాటాన్ని ఆంధ్రలో మితవాద స్వార్థపర శక్తులు తనకు, తన అభ్యుదయ కర విధానాలకు వ్యతిరేకంగా స్వార్థపరత్వంతోపాగిస్తున్నపుద్యమమని వక్రంగాచిత్రించ ప్రయత్నించటం శోచనీయం. నాలుగు మాసాలుగా ఆంధ్ర ప్రజలు ఆశేష త్యాగాలూ తరించి మూడూ వందల నిండు ప్రాణాలు బలి ఇచ్చి ఏకగ్రీవంగాసాగించిన పోరాటాన్ని తద్వారా వ్యక్తమైన ఆంధ్రప్రజల అభిప్రాయాన్ని మిలటరీ, పోలీసు బలగాలతో అణచటానికి ప్రయత్నించి విఫలమై ప్రధానమంత్రి ప్రసంచాన్ని దేశప్రజలను ఈ రకంగా మభ్యపెట్టడానికి ప్రయత్నించటం గర్హనీయం. దీనివలన ప్రజాస్వామ్యానికే ముప్పు వాటిల్లకుండు. దీనిబట్టి ఆంధ్ర సమస్య పరిష్కారానికి ప్రధానమంత్రి చిత్తశుద్ధితో యత్నించటం లేదనేది నిర్వివాదాంశం.

అంటువల్లనే మన మాజీ డిప్యూటి ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు ఇంతర మాజీ మంత్రులు ఢిల్లీలో కేంద్రనాయకులతో సంప్రదింపులు జరిపి విఫలులై నిరాశతో రిక్తహస్తాలతో తిరిగి రావలసి వచ్చినది. ఆంధ్రప్రజల ఏకగ్రీవ అభిప్రాయాన్ని రేపలము తమ కాంగ్రెసుపార్టీ వ్యవహారంగా పరిగణిస్తున్న ప్రధానమంత్రి ఆంధ్రసమస్య యొక్క తీవ్రతను గ్రహించకుండ ఉత్తర ప్రదేశ్‌తోను, ఒరిస్సాలోను తమ కాంగ్రెసు పార్టీ ప్రయోజనాలను దృష్టిలోపెట్టుకొని ఆ యా రాష్ట్రాలలో మధ్యంతర ఎన్నికలు జరిగేవరకు రాష్ట్రవిభజనను వాయిదావేస్తూ కాలహరణం చేయ ప్రయత్నిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ విభజన యితర రాష్ట్ర విభజనలతో ముడిపెట్టడం తద్వారా అనేక పరిణామాలు దేశంలో రాగలవని భయపెట్ట జూపటం మోసాలికి బట్టతలకు ముడిపెట్టడం మాత్రమే.

ఈ నాడు ఆంధ్ర ప్రజలు కోరుతున్నది 1953 నుండి 1956 వరకు మనుగడ సాగించిన పూర్వ ఆంధ్రరాష్ట్ర పునరుద్ధరణ మాత్రమే. అయినప్పుడు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు యితర రాష్ట్ర విభజనకు పొంతన ఏమిటో అర్థం కావటంలేదు. అంతే కాకుండా ఈ సమస్యను కాలహరణం చేసి చాలా కొద్ది మందిగానున్న సమైక్యతావాదులైన కాంగ్రెసువాదులో, రైటు కమ్యూనిస్టులతో, ప్రభుత్వ పోలీసు బలాల మద్దతుతో, సమైక్యవాద ప్రచారమనే ముసుగులో హింసాకాండను దుర్వర్తనాలను కొనసాగిస్తూ ఆంధ్రోద్యమాన్ని దెబ్బతీయడానికి చేస్తున్న కుటిలయత్నానికి యిటీవల తెలాలి, గుంటూరు, కొరువకొండ, అవనిగడ్డ ప్రత్యక్ష నిదర్శనములు. ఇట్టి కుటిలయత్నాన్ని ఆంధ్ర ప్రజలందరూ సమైక్యతతో ఎదుర్కొనవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

సూర్యాపేటలో ప్రసంగిస్తూ, తెలంగాణా ప్రాంతీయ కమిటి అధ్యక్షులు శ్రీ కె. రాజమల్లు ఆంధ్రలో జరుగుతున్న ఉద్యమాన్ని భూసంస్కరణకు వ్యతిరేకులు తీయిన కొంతమంది భూస్వాములు యిందిరాగాంధి అభ్యుదయ విధానానికి వ్యతిరేకంగా తెలివితేటలతో సాగిస్తున్న పుద్యమంగా చిత్రించటం మరింత ఘోరం. దీనినిబట్టి ప్రధానమంత్రి ఆమె మద్దతుదారులు, రైటు కమ్యూనిస్టులు, ఆంధ్ర సమస్యకు ఎట్టి వక్రభాష్యం చెపుతున్నారో మనకు తేటతెల్లమగుచున్నది.

కాన రాష్ట్ర విభజన కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న బహుళసంఖ్యాకులైన కాంగ్రెసు నాయకులు ఈ వాస్తవాన్ని గ్రహించి రాష్ట్ర సాధనకై రాజకీయ ప్రమేయంలేకుండా సమైక్యతతో పోరాటాన్ని కొనసాగించుటకు పుద్యుక్తులు కావలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంలో ఆంధ్ర ప్రజలందరు ప్రజాస్వామ్యానికి ఏర్పడిన ఈ ప్రమాదాన్ని గుర్తించి తమ రాజకీయ బేధాభిప్రాయాలను విస్మరించి, కలసికట్టుగా ప్రత్యేక రాష్ట్రం సిద్ధించే వరకు నిర్విరామంగా పోరాటం సాగించాలి.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీని సస్పెండ్ చేసి ప్రధానమంత్రి తన అధికారాన్ని బలాన్ని వినియోగించి అసెంబ్లీ సభ్యులలో అధికసంఖ్యాక బలాన్ని తిరిగి సంపాదించుకొని, తిరిగి అసెంబ్లీని పునరుద్ధరించి తన వాదాన్ని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నెగ్గించుకోటానికే తీవ్ర ప్రయత్నం చేస్తున్నది. ప్రధానమంత్రి అభిప్రాయాన్ని మన్నించినట్లయితే తిరిగి ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ సమావేశం కావటానికి అవకాశం ఏర్పడుతున్నది. అంతవరకు శాసన సభ సస్పెన్షన్‌లోనే వుంటుంది. కాన ఆంధ్ర ప్రజలు ఈ ప్రమాదాన్నిగుర్తించి అసెంబ్లీని రద్దుపరచి తిరిగి ఎన్నికలు జరిపించుకొనుటకు పోరాటాన్ని కొనసాగించాలి. తద్వారా ఆంధ్ర ప్రజల అభిప్రాయాన్ని నిర్ద్వంద్వముగా ప్రకటించే అవకాశం కలుగుతుంది.

శ్రీ లచ్చన్న ప్రకటన

ఆంధ్ర ప్రజా పరిషత్తు అధ్యక్షులు, జై ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు శ్రీ గొతు లచ్చన్న కింది ప్రకటన చేశారు :

"ఆక్సో సభలో ప్రధాని ఆంధ్రప్రదేశ్‌లో మితవాద నిరోధక అభివృద్ధిశక్తులు దేశవ్యాప్తంగా, ప్రత్యేకించి ఆంధ్రలో పెద్ద ఎత్తున తలఎత్తినవని చేసిన ప్రసంగం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ముక్కోటిఆంధ్రప్రజల పవిత్ర ఆశయమైన ప్రత్యేక రాష్ట్ర వాంచను అవమానపరచటం త్రుణీకరించటమే గాక అతివాదము, సామ్యవాదమనే ముసుగులో తన అధికార దురహంకారాన్ని, నిరంకుశ విధానాన్ని సుస్థిరపరచుకోవటానికి చేస్తున్న విఫల ప్రయత్నమే కాని మరొకటి కాదు. 16 ఏండ్ల ఆంధ్రప్రదేశ్ పరిపాలనలో ఆంధ్ర ప్రాంతమందలి హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులేగాక తదితర బలహీన వర్గాలు యావత్తు కూడ ఏ విధంగా తొక్కివేయబడ్డారో, దోచుకోబడ్డారో, ప్రజలుపొందిన ప్రత్యక్షవిధానాన్ని యిటువంటి డాంబిక నినాదాలు యింకా వారిని మోసగించగలవని ప్రధాని భావించడం శోచనీయం. వాస్తవికతను ఎరిగుండి కూడ తనయొక్క రాజకీయస్వప్రయోజనాలకు అధికార, అహంకారాలకు ప్రజాస్వామ్యాన్ని బలివేయగూనున్న మాట అసత్యమే కాకుండా ప్రమాద పరిణామాలకు దారితీస్తుందని గ్రహించాలి."

ఆచార్య వినోబాభావే సూచన

భూదానోద్యమానికిస్తారకంగా ఆంధ్రలో పేదలకు బంజర్లు

వార్ధాగంజీ, మార్చి 18 : భూదానోద్యమ జన్మస్థలమైన పోచంపల్లి ఆంధ్రలో వున్నదని అందువల్ల ఆంధ్రలో భూమిలేని వారికి బంజరు భూములను పంచిపెట్టడం భూదానోద్యమానికి సముచితమైన స్మారక చిహ్నంకాగలదని ఆచార్య వినోభాభావే పేర్కొన్నారు.

కేంద్రమంత్రి డాక్టర్. కె. ఎల్. రావు మొన్న ఆయనను కలుసుకుని, భూదానోద్యమానికి పోచంపల్లివద్ద ఎలాంటి స్మారక చిహ్నం నిర్మిస్తే బాగుంటుందని అడిగినప్పుడు ఆచార్య భావే పై అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

రైతులకు సమకూర్చబడు తున్న సేద్యపు నీటి సదుపాయాలను గురించి కూడా ఆయనతో డాక్టర్ కె. ఎల్. రావు చర్చించారు. గడచిన దశాబ్దంలో విద్యుత్ పంపులతో 20 లక్షల బావులు సమకూర్చబడినవని డాక్టర్ రావు తెలిపారు.

సర్వే ఉద్యోగుల కార్యవర్గ సమావేశం

ఏలూరు, మార్చి 18 : విజయవాడ మాదిరన్‌కేవ్‌లో ఈనెల 20 వ తేదీన సర్వే ఉద్యోగుల సంఘం కార్యవర్గ అత్యవసర సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికిసభ్యులు హాజరు కావాలని సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సట్టాబి రామయ్య ఒక ప్రకటనలో కోరారు. (స్వ.వి.)

సినిమా ప్రకటనలు తప్పక చూడండి



నేటి రాత్రి 9-30 గంటలకు
వివిధ భారతి విజయవాడ (బి)
హైదరాబాదు (సి) కేంద్రములలో
"బాలమిత్రులకథ"
ప్రత్యేక బుర్రకథ
ప్రోగ్రాము వినండి!

నేడే చూడండి!
కొడుకు కోడలు
ప్రియునిసుఖంకోసం తనప్రేమనే త్యాగం చేసిన ఒక యువతిగాథ!

కైకలూరు గ్రామ పంచాయితి

బెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, కైకలూరు గ్రామపంచాయితీ పరిధిలోని, ఈ దిగువ సిమ్యాలులో చూపిన పనులు చేయుటకు ది. 26—3—1973 తేది సోమవారము సాయంత్రము 4 గంటలకు ఈ దిగువ సంతకము చేసిన వారిచేగాని వారివల్ల అనుమతి పొందిన వారిచేగాని సీలుచేసిన బెండర్లు స్వీకరించబడును. మరియు 1973—74 సంవత్సరమునకు ఈ దిగువ చూపిన పాటలు ది. 26—3—73 తేదీ మధ్యాహ్నము 2 గంటలకు బహిరంగవేలము వేయబడును. బెందర్లు దాఖలు చేయువారు 5 శాతం డిపాజిట్టు కట్టి బెందరు దాఖలు చేయవలెను. పాట షరతులు తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

I భవనమ్మ పశువుల రెసుపు త్రవ్వుట— ఎస్టిమేటు: రు. 10000

II 1973—74 సంవత్సరమునకు వేలం పాటలు:

1. మంగళవారంపు కూరల సంత	ధరావత్తు:	రు. 1000
2. రోజువారీ కూరల సంత	,,	రు. 100
3. రోజువారీ మత్స్య వ్యాపార సక్కుల సంత	,,	రు. 100
4. రోజువారీ గడ్డు సంత	,,	రు. 100
5. జంతు వధ శాల	,,	రు. 100
6. శనివారపు పశువుల సంత	,,	రు. 100

గ్రామపంచాయితీ కార్యాలయం
కైకలూరు— తేది —3—73

[సం.] బంకురు జగన్నాథం
సర్పంచ్.

Note : సమ్మె నిరసించిన ఎడల పదరు పాటలను ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే నిర్వహించబడును.

శ్రేష్టమైన వానినే యెన్నుకోండి
టెక్స్మో
మోటారు పంపుసెట్లు
మోనోబ్లాకు సెట్లు



TEXMO
టెక్స్మో ఇండస్ట్రీస్
జ్ఞానాంబిక మిల్స్ పోస్టు, కోయంబత్తూరు

బ్రాంచీలు: 5 పార్కురోడ్, విజయవాడ.
4—3—129, హిల్స్‌స్ట్రీట్, సికింద్రాబాద్ 3 (ఎ పి)

గన్నవరంలో పాటశాలలు ప్రారంభం

గన్నవరం, మార్చి 18 : స్థానిక బాలుర ఉన్నత పాటశాల,బాలికల ఉన్నతపాటశాలలలోని ఉపాధ్యాయు, ఉపాధ్యాయినులందరు నిన్న హాజరయారు.

కాని విద్యార్థులు మాత్రం పాటశాలల ధాయలకు గూడా రాలేదు. సోమవారం నాటికి విద్యార్థులు హాజరవుతారని కొందరు, విద్యార్థి కార్యాచరణ సమితి ఆదేశం వచ్చేవరకు హాజరు కారని మరికొందరు అనుకొంటున్నారు.

మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ : మైసూరు ఎం. పి.ల కోరిక

బెంగుళూరు, మార్చి 18 : మైసూరుకు చెందిన ఒక్క పార్లమెంటు సభ్యుడుకూడా ముఖ్యమంత్రి శ్రీ దేవరాజఅర్సుకు వ్యతిరేకి కాదని మైసూరుకు చెందిన శ్రీ జాఫర్‌షరీఫ్ నిన్న యిక్కడ పత్రికా విలేకరులతోచెప్పారు. అయితే, "పార్టీ ప్రతిష్టను పెంచేందుకు గాను" రాష్ట్ర మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించాలని మైసూరుకు చెందిన పార్లమెంటు సభ్యులు ఏకగ్రీవంగా అభిప్రాయపడుతున్నారని, ఆయన చెప్పారు.

మైసూరుకు చెందిన పార్లమెంటు సభ్యులంతా సమావేశమైనారని,మైసూరు మంత్రివర్గం అవినీతికి బంధుప్రీతికి ఆలవాలమైందని ఆరోపిస్తూ ప్రధానికి సమర్పించబడానికి వారొక వినతి పత్రాన్ని తయారు చేస్తున్నారని ఢిల్లీనుంచి వచ్చిన పత్రికావార్తలను శ్రీ షరీఫ్ తిరస్కరించారు. అయితే "మైసూరు మంత్రులతో కొంతమంది తమ మైత్రులు ప్రవర్తన, బహిరంగంగా జేసే ప్రసంగాల ద్వారా పార్టీ ప్రతిష్టను కించపరిచారు. భావాన్ని కొందరు సభ్యులు వ్యక్తం చేసినమాట నిజమేనని, అందువల్ల మైసూరు మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించాలని పార్లమెంటు సభ్యులు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారని" ఆయన వివరించారు.

మార్చి 26న ప్రధానితో సమావేశాన్ని ఆతరువుముందుగా నిర్ణయించుకోవడానికి ప్రధాన కారణం రాష్ట్ర అభివృద్ధి సమస్యలను చర్చించాలనుకోవడమేనని శ్రీ షరీఫ్ తెలిపారు. కాని సమస్యల వివరాలు కోరుతూ అందరు మంత్రులకు, కార్యదర్శులకు పార్లమెంటు సభ్యులు లేఖలు వ్రాయగా ముఖ్యమంత్రి, మరో నలుగురైదుగురు మంత్రులు మాత్రమే సమాధానమిచ్చారని ఆయన అన్నారు.

ఎం. పి.ల ఆరోపణలు: అసెంబ్లీలో ప్రస్తావన

మైసూరుకు చెందిన పార్లమెంటు సభ్యులు రాష్ట్ర మంత్రివర్గంపై చేసినట్లు చెప్పబడుతున్న కొన్ని ఆరోపణలు నిన్న—రెండవ రోజు—రాష్ట్ర శాసన సభలో ప్రస్తావనకు వచ్చాయి.

ఈ ఆరోపణలు ప్రభుత్వ చర్యలకు సంబంధించినవని ప్రతిపక్ష సభ్యులు అనగా, యిది కేవలం పార్టీ సమస్య అని పి. డబ్ల్యు.డి. మంత్రి శ్రీ చెన్నబసప్ప అన్నారు. దీనితో సభకు సమస్యతో సంబంధం లేదని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేయాలని సభ్యులు ఒకరి తర్వాత ఒకరు కోరారు.మంత్రివర్గం కొనసాగడమే సంతృప్తిదాయకమని ఒకరు, నెల రోజులు వాయిదా వేయాలని ఒకరు కోరారు.

ఈ సమస్యపై ఖచ్చితమైన ప్రతిపాదన ఏదీ లేనందున ఈ సమస్యను ప్రస్తావించవలదని శ్రీ చెన్నబసప్ప సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

ప్రతిపక్ష సభ్యులు సభాపతికి ఒక ప్రతిపాదన అందజేయడం కనిపించింది. తాము దానిని పరిశీలిస్తామని ఆమె వారితో చెప్పారు.

పూర్వము ఒక టెక్నీషియన్ ఉద్యోగి అయిన శ్రీ మల్హోత్రా తాను విజయవంతంగా ఒక చిన్న తరహా పారిశ్రామిక వేత్తగా ప్రఖ్యాతి పొందాడంటే...

ఆ ప్రతిష్ఠ హెవి (భోపాల్)దే



హెవి (భోపాల్) సామాన్యుని జీవితంతో గాఢంగా సంబంధం కలిగియున్నది.
శ్రీ మల్హోత్రా మరియు అతని వంటి అనేక మంది ఇతరుల్ని ఉదాహరణకు తీసుకోండి. చిన్న తరహా పరిశ్రమ వేత్తలు కావాలని వారి కోరిక. కాని వారి వద్ద గలది నైపుణ్యం గాని లేక పరిమిత ఆర్థిక సంపత్తి. రెండూ కలిసి ఎప్పుడూ లేవు.
హెవి వారి లక్ష్య సాధనలో వారికి సహాయపడ గలిగినది.
హెవికు దాని వివిన్న ఉత్పత్తుల కోసం అనేక ముడి పదార్థాలు మరియు విభాగాలు అవసరం. ఈ అవసరాలను తీర్చుటకై దేశంలోని వివిధ భాగాలలో సుమారు 800 సరఫరాదార్లనూ పెంపొందించుటలో దోహద పడింది. దీనికి తోడు భోపాలులో ఫ్యాక్టరీ చుట్టు ప్రక్కల 30 సహాయక సంస్థలు పైగా నెలకొల్పబడినవి, ఇంకా 26 నెలకొల్పబడు ప్రక్రియలో యున్నవి. సహాయక సంస్థలలో 50% హెవి మాజీ ఉద్యోగుల యాజమాన్యం లోనివే. వారిలో శ్రీ మల్హోత్రా ఒకరు.
ఈ చిన్న తరహా పరిశ్రమలకు సహాయపడుటకు, హెవి చే సమకూర్చబడిన సదుపాయములలో పరీక్షా సదుపాయముల వంటి ఉచిత సాంకేతిక సహాయం, సంస్థ వద్దనే తనిఖీ సదుపాయం, ముడి పదార్థాల సరఫరా, విభాగాల తయారీ కోసం ప్రత్యేక ఉపకరణాలు సమకూర్చటం, కర్చు లేక సాంకేతిక సిబ్బందికి ఉచిత శిక్షణ నివ్వటం వగైరాలు గలవు.

HE
హెవీ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్
భోపాల్
(ఎ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అండర్‌టేకింగ్)
JAISONS-2263-TEL.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.